RNI : APBIL/2023/86665

రాయల్ జర్నలిజం
ద్విభాషా దినపత్రిక
ROYAL JOURNALISM




గుంటూరు, సంపుటి : 01 సంచిక : 326 | శనివారం 11 జనవరి 2025 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | పేజీలు : 8 వెల : రూ.2-00

GUNTUR VOL-01 ISSUE - 326 CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO 11 SATURDAY JANUARY 2025 PAGES : 8 Rs :2-00

# సరి క్రొత్త రైల్వే లైన్ లు మంజూరు : తెన్నేటి పెంచిన జోరు




రాయల్ జర్నలిజం(బాపట్ల) జనవరి 10: విజయవాడ నుంచి గూడూరు వరకు నాల్గొవ రైల్వే లైన్ మంజూరు అయ్యిందని బాపట్ల పార్లమెంట్ సభ్యులు, లోక్ సభ పానెల్ స్పీకర్, హెూమ్ వ్యవహారాల స్టాండింగ్ కమిటీ సభ్యులు తెన్నేటి కృష్ణప్రసాద్ వెల్లడించారు. స్థానిక కలెక్టరేట్ లో దిశ(జిల్లా అభివృద్ధి సమన్వయ, పర్యవేక్షణ కమిటీ సమావేశం) చైర్మన్ పార్లమెంట్ సభ్యులు అధ్యక్షతన శుక్రవారం సమావేశం జరిగింది. బాపట్ల జిల్లా అభివృద్ధి కొరకు కేంద్రం మంజూరు చేసిన పలు ప్రాజెక్టులను వివరించారు. రేపల్లె నుంచి బాపట్ల వరకు కొత్తగా రైల్వే లైన్ మంజూరు చేస్తూ కేంద్ర రైల్వేశాఖ మంత్రి ఉత్తర్వులు జారీ చేసినట్లు పార్లమెంట్ కృష్ణ ప్రసాద్ ప్రకటించారు. ప్రస్తుతం రైల్వే మూడవలైన నిర్మాణం జరుగుతుండగా నాల్గొవ రైల్వే లైన్ నిర్మించాలని నాలుగు సార్లు కేంద్ర రైల్వే శాఖ మంత్రిని కలిసి విన్నవించగా మంజూరు చేసినట్లు తెలిపారు. దీంతో ఆయా జిల్లాల ప్రజల ప్రయాణ ఇబ్బందులన్నీ తొలగిపోతాయన్నారు. నాల్గొవ రైల్వే లైన్ నిర్మాణంతో బహుళ ప్రయోజనం ఉంటుందన్నారు. తెనాలి-రేపల్లె రైల్వే మార్గంలో రెండవ రైల్వే లైన్ నిర్మాణానికి కేంద్ర మంత్రి ఉత్తర్వులు మంజూరు చేశారన్నారు. వేమూరు నియోజకవర్గ ప్రజల కొరకు డెల్టా ఎక్స్ ప్రెస్ నిలపడానికి కేంద్రం అనుమతులు ఇచ్చిందన్నారు. గుంటూరు-నిజాంపట్నం వరకు నాలుగు రహదారుల గ్రీన్ ఫీల్డ్ మంజూరు అయ్యిందని తేనేటి కృష్ణ ప్రసాద్ వెల్లడించారు. జిల్లాకు ఎంతో ప్రయోజనం ఉంటుందని ఆయన వివరించారు. మచిలీపట్నం నుండి ఒంగోలు వరకు ఉన్న 216 జాతీయ రహదారిని నాలుగు లైన్ల రహదారిగా విస్తరింప చేయడానికి కేంద్రం అనుమతులు ఇస్తూ ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. జాతీయ రహదారి విస్తరణ పనులు జరిగితే జిల్లా ప్రజలకు ఎంతో ఉపయోగంగా మారనుందని వివరించారు. కేంద్రం మంజూరు చేసిన ప్రాజెక్టులన్ని అమల్లోకి వస్తే జిల్లా అభివృద్ధికి ఎంతగానో దోహదపడుతుందన్నారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి, జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్, జిల్లా రెవిన్యూ అధికారి జి గంగాధర్ గౌడ్, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రూ. 4 లక్షల కోట్ల పెట్టుబడులకు సంతకాలు చేశాం: చంద్రబాబు



అమరావతి: కొత్త ఏడాదిలో రాష్ట్రంలో నిర్మాణ రంగం వేగంగా అభివృద్ధి చెందాలని కోరుకుంటున్నానని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు ఆకాంక్షించారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో నిర్మాణ రంగం అధ్వానంగా మారిందని అన్నారు. తమను నమ్మిన ప్రజలు 93 శాతం స్ట్రైక్ రేట్ తో విజయాన్ని అందించారని... కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే రాష్ట్ర పునర్నిర్మాణాన్ని ప్రారంభించామని చెప్పారు. గుంటూరులోని చేబ్రోలు హనుమయ్య మైదానంలో నిర్వహిస్తున్న నరెడ్కో ప్రాపర్టీ షోను చంద్రబాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ప్రధాని మోదీ విశాఖకు వచ్చి రూ. 2 లక్షల కోట్ల అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారని చంద్రబాబు తెలిపారు. నిర్మాణ రంగంపై 34 లక్షల మంది ఆధారపడి ఉన్నారని చెప్పారు. ఉచిత ఇసుక విధానాన్ని తీసుకొచ్చి నిర్మాణ రంగానికి ఊతమిచ్చామని అన్నారు. భూ సమస్యలకు సంబంధించి గతంలో ఎన్నడూ చూడని విధంగా దరఖాస్తులు వస్తున్నాయని ముఖ్యమంత్రి చెప్పారు. వైసీపీ ప్రభుత్వం చేసిన అక్రమాలే దీనికి కారణమని మండిపడ్డారు. భూ కబ్జాదారులపై ఉక్కుపాదం మోపుతామని అన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత రూ. 4 లక్షల కోట్ల పెట్టుబడులకు సంతకాలు చేశామని చెప్పారు. ఐదేళ్లలో 20 లక్షల మందికి ఉపాధి కల్పించాలనేదే తమ లక్ష్యమని అన్నారు.టీడీఆర్ బాండ్లలో డబ్బులు తీసుకుంది ఒకరు... నష్టపోయింది ఇంకొకరని చంద్రబాబు చెప్పారు. దీన్ని కూడా గత పాలకులు అక్రమాలకు వాడుకున్నారని... అవినీతికి పాల్పడ్డవారిని వదలిపెట్టబోమని... అమాయకుల్ని కాపాడతామని తెలిపారు. అమరావతి పనులను రూ.50 వేల కోట్లతో ప్రారంభిస్తామని చెప్పారు. రియల్ ఎస్టేట్ ఎక్కడ బాగుంటుందో అక్కడ సంపద సృష్టి జరుగుతుంది అన్నారు. హైదరాబాద్ ఔటర్ రింగ్ రోడ్డు కన్నా పెద్దగా అమరావతి చుట్టూ 183 కి.మీ మేర రింగ్ రోడ్డుకు ప్లాన్ సిద్ధం చేశామని... అది పూర్తయితే గుంటూరు-అమరావతి పట్టణాలు కలిసిపోతాయని తెలిపారు. దేశంలో అమరావతి లాంటి నగరం మరొకటి రాదని... కొత్త నగరాన్ని బెస్ట్ మోడల్ సిటీగా నిర్మిస్తామని చెప్పారు. ఒక్క అమరావతినే కాదు విశాఖ, గుంటూరు, నెల్లూరు, కర్నూలు, తిరుపతి లాంటి పట్టణాలను కూడా అభివృద్ధి చేస్తామని తెలిపారు.

# తిరుపతి తొక్కిసలాట ఘటనకు కారణాలివే..
## షాకింగ్ విషయాలు వెల్లడించిన మంత్రి



తిరుపతి: తిరుపతిలో పద్మావతి పార్కు వద్ద వైకుంఠ ద్వార దర్శనం టోకెన్ జారీ కేంద్రం వద్ద బుధవారం రాత్రి జరిగిన తొక్కిసలాట ఘటన పండుగ వేళ ప్రతి ఒక్కరి మనసులను కలచివేసింది. వైకుంఠ ఏకాదశి రోజున వైకుంఠ ద్వార దర్శనం టోకెన్లను తీసుకుని వెంకటేశ్వర స్వామిని ఉత్తర ద్వార దర్శనం చేసుకోవాలని భావించిన భక్తులు మృతి చెందడంతో పెను విషాదం చోటుచేసుకుంది.

**తిరుపతి తొక్కిసలాట ఘటనకు కారణమిదే :మంత్రి ఆనం**

ఇక ఈ ఘటన పైన రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి తాజాగా కీలక వ్యాఖ్యలు చేస్తారు. తిరుపతిలో బుధవారం రాత్రి జరిగిన చాలా దురదృష్టకరమైనది, ఎంతో బాధాకరమైనదని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారా యణ రెడ్డి విచారం వ్యక్తం చేశారు. అయితే అక్కడ ఒక మహిళకు షుగర్ లెవెల్ తగ్గిపోయి స్పృహ కోల్పోవడంతో ఆమెను హాస్పిటల్ కు తరలించేందుకు గేటు తెరిచారన్నారు.

# సంఘ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే ఉపేక్షించేది లేదు




**కోడిపందేలు, పేకాట, మట్కా నిర్వహకుల పై కఠిన చర్యలు తీసుకుంటాం**

**సంక్రాంతి సెలవులకు విహార యాత్రలకు వెళ్లేవారు స్థానిక పోలీసులకు సమాచారం అందించాలి**

**దొంగతనాలు ఇతర అసాంఘిక కార్యకలాపాలు కట్టడి చేసేందుకు ప్రజలు పోలీస్ శాఖకు సహకరించాలి: జిల్లా ఎస్పీ తుషార్ డూడి**

రాయల్ జర్నలిజం(బాపట్ల) జనవరి 10: కోడిపందేలు, పేకాట, మట్కా నిర్వహకుల పై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ తుషార్ డూడి హెచ్చరించారు. శుక్రవారం జిల్లా ఎస్పీ స్థానిక పోలీస్ ప్రధాన కార్యాలయం నుండి సంక్రాంతి సెలవుల దృష్ట్యా దొంగతనాలు, కోడిపందేలు, పేకాట, ఇతర జూద క్రీడలను కట్టడి చేసేందుకు జిల్లా ప్రజలకు పలు సూచనలు చేస్తూ పత్రిక ప్రకటన విడుదల చేసినారు. జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణకు ముఖ్య ప్రాధాన్యత ఇస్తున్నామని ఎస్పీ తెలిపారు. సంఘ వ్యతిరేక కార్యకలాపాలైన కోడిపందేలు, జూదం, మట్కా వంటి వాటి వలన అనేక మంది సులభంగా వచ్చే అధిక డబ్బులకు ఆశపడి పందేలు కాసి వారి ధనాన్ని నష్టపోతున్నారన్నారు. కనుక జిల్లాలో కోడిపందేలు, జూదం నిర్వహించకుండా పటిష్ట చర్యలు తీసుకుం టున్నామన్నారు. గతంలో కోడిపందాలు, పేకాట, మట్కా నిర్వహించిన ప్రదేశాలపై, నిర్వాహకులపై ప్రత్యేక నిఘా ఉంచామన్నారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ఎవరైనా జిల్లాలో కోడిపందాలు నిర్వహించినా, పందేలు నిర్వహణకు స్థలాలు, భూములు ఇచ్చినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సంక్రాంతి సెలవులను పురస్కరించుకొని ఇంటికి తాళం వేసి స్వగ్రామాలకు, విహారయాత్రలకు, తీర్థయాత్రలకు ఇతర ప్రాంతాలకు వెళ్లదలచిన వారు స్థానిక పోలీస్ స్టేషన్ లో సమాచారం తెలపాలని ఎస్పీ సూచించారు. సమాచారం అందించిన వారి గృహాల పై నిరంతర పోలీస్ నిఘా ఉంచడంతో పాటు ఆ ప్రాంతంలో పోలీస్ గస్తీ పెంచడం జరుగుతుందన్నారు. గస్తీ విధులలో ఉన్న పోలీస్ సిబ్బంది తరచు ఆ గృహాన్ని సందర్శించడం జరుగుతుందన్నారు. ఇంటిలో బంగారం, వెండి ఆభరణాలు ఇతర విలువైన వస్తువులు ఉంటే వాటిని బ్యాంకు లాకర్లలో, లేదా ఇతర సురక్షితమైన ప్రదేశాలలో భద్రపరుచుకోవాలని ఎస్పీ సూచించారు. దొంగతనాలను అరికట్టుటలో, అవాంఛనీయ ఘటనలు నివారించడంలో, కోడిపందాలు, పేకాట, ఇతర జూద క్రీడలను అరికట్టడంలో ప్రజలు పోలీస్ శాఖకు సహకరించాలన్నారు. జిల్లాలో ఎక్కడైనా అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నట్లు తెలిసిన వెంటనే సంబంధిత పోలీస్ స్టేషన్ ఎస్.హెచ్.ఓ గారికి (లేదా) డయల్ 112 కు కాల్ చేసి సమాచారం అందించాలన్నారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయన్నారు. జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణలో పోలీస్ శాఖకు ప్రజల సహకారం తోడైతే మెరుగైన సేవలను అందించగలుగుతామని ఎస్పీ తెలిపారు.

# చెవిరెడ్డికి హైకోర్టులో షాక్.. క్వాష్ పిటిషన్ కొట్టివేత



అమరావతి: వైసీపీ నేత చెవిరెడ్డి భాస్కర్ రెడ్డికి ఆంధ్రప్రదేశ్ హైకోర్టు షాకిచ్చింది. ఆయనపై నమోదైన పోక్సో కేసును కొట్టివేసేందుకు నిరాకరిస్తూ శుక్రవారం తీర్పు చెప్పింది. చెవిరెడ్డి దాఖలు చేసిన క్వాష్ పిటిషన్ ను తోసిపుచ్చింది. గతంలో పద్నాలుగేళ్ల బాలికపై అత్యాచారం జరిగిందని చెవి రెడ్డి వ్యాఖ్యానించారని, సోషల్ మీడి యాలో అసత్య ప్రచారం చేశారని ఫిర్యా దులు రావడంతో పోలీసులు ఆయనపై పోక్సో కేసు నమోదు చేశారు. దీనిని కొట్టివేయాలంటూ చెవిరెడ్డి హైకోర్టును ఆశ్రయించగా..తాజాగా హైకోర్టు తీర్పు వెలువరించింది.

**చెవిరెడ్డిపై ఇదీ కేసు..** :తిరుపతి జిల్లా యర్రావారిపాలెం మండలానికి చెందిన ఓ బాలిక (14) ఇటీవల తనపై దుండగులు దాడి చేశారని తల్లిదండ్రులకు చెప్పింది. స్కూలు నుంచి తిరిగి వస్తుంటే ముసుగు ధరించిన కొంతమంది వ్యక్తులు తనను అడ్డుకుని, మత్తుమందు తాగించారని తెలిపింది. ఈ విషయం తెలిసి మాజీ ఎమ్మెల్యే, వైసీపీ నేత చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి సదరు బాలిక చదివే స్కూలుకు వెళ్లారు. బాలికపై అత్యాచారం జరిగిందని వ్యాఖ్యానించారు. బాధితురాలికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. దీంతో స్పందించిన పోలీసులు సదరు బాలికకు వైద్య పరీక్షలు జరిపించారు. అయితే, బాలికపై అత్యాచారం జరగలేదని వైద్యులు నివేదిక ఇచ్చారు. ఈ ఘటనకు సంబంధించి పూర్వాపరాలు తెలుసుకోకుండా బాలికపై అత్యాచారం జరిగిందని వ్యాఖ్యానించడం, సోషల్ మీడియాలో పోస్టులు పెట్టడంతో బాలిక తండ్రి చెవిరెడ్డిపై ఫిర్యాదు చేశాడు. ఈ ఫిర్యాదు మేరకు చెవిరెడ్డిపై పోలీసులు పోక్సో కేసు నమోదు చేశారు.

# ప్రాణాలు తీసిన వారిని ఎందుకు కాపాడుతున్నారు?: రోజా



అమరావతి: కూటమి ప్రభుత్వ ం, టీటీడీ నిర్లక్ష్యం కారణంగా ఆరుగురు ప్రాణాలు కోల్పోయారని మాజీ మంత్రి, వైసీపీ నాయకురాలు రోజా ఆవేదనవ వ్యక్తం చేశారు. ఈ ఘటనకు టీటీడీ ఛైర్మన్, ఈవో, అదనపు ఈఓ, జిల్లా ఎస్పీ ప్రధాన కారణమని అన్నారు. ప్రజల్లో అగ్రహం రావడంతో... సమాజ మెప్పు కోసం ఈ విష యాన్ని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కూడా అంగీకరించారని చెప్పారు.టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు, ఈవో శ్యామలరావు, అద నపు ఈవో వెంకయ్యచౌదరి పూర్తిగా విఫలమ య్యారనే విషయం పవన్ మాటలతో స్పష్టమయిందని రోజా అన్నారు. కీలక స్థానంలో ఉన్న ప్రధాన అధికారులు, పాలకమండలి వైఫల్యం కారణంగా ఆరుగురు భక్తులు ప్రాణాలు కోల్పోయా రని చెప్పారు. అందుకు కారణమైన టీటీడీ ఛైర్మన్, ఈఓ, అదనపు ఈఓలపై చర్యలు తీసుకోవా లని పవన్ ఎందుకు అడగరు? అని ప్రశ్నించారు. సమా జంలో ఉన్న అభిప్రాయాన్ని తాను చెప్ప డం ద్వారా ప్రజలు మెప్పు పొందటం, చంద్రబా బుకు ఇష్టమైన అధికారులపై చర్యలు కోరకుండా తన రాజకీయ ప్రయోజ నాలు కాపాడుకోవడం... ఇదేనా మీ సనాతన ధర్మం? అని పవన్ ను రోజా ప్రశ్నించారు. ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి వేర్వేరుగా వచ్చారంటేనే అర్థం అవుతుంది మీ వ్యూహం ఏమిటో అని వ్యాఖ్యానించారు.




# దారిద్ర్య రేఖ దిగువన ఉండే కుటుంబాలు ఆర్థికంగా ఎదిగేలా అధికారులు కృషి చేయాలి: తెన్నేటి

రాయల్ జర్నలిజం(బాపట్ల) జనవరి 10: పేదరిక నిర్మూలన లక్ష్యంతో దారిద్ర్య రేఖ దిగువన ఉండే కుటుంబాలు ఆర్థికంగా ఎదగడానికి జిల్లా అధికారులు కృషి చేయాలని బాపట్ల పార్లమెంట్ సభ్యులు, లోక్ సభ పానెల్ స్పీకర్, హోమ్ వ్యవహారాల స్టాండింగ్ కమిటీ సభ్యులు తెన్నేటి కృష్ణప్రసాద్ తెలిపారు. స్థానిక కలెక్టరేట్ లో దిశ(జిల్లా అభివృద్ధి సమన్వయ, పర్యవేక్షణ కమిటీ సమావేశం) చైర్మన్ పార్లమెంట్ సభ్యులు అధ్యక్షతన శుక్రవారం సమావేశం జరిగింది. 15 శాఖలలో కేంద్ర ప్రభుత్వం నిధుల ద్వారా అమలవుతున్న 44 పథకాలపై ఆయన సుదీర్ఘంగా చర్చించారు. స్వర్ణాంధ్రప్రదేశ్-2047 డాక్యుమెంటరీని పార్లమెంటు సభ్యులు తెన్నేటి కృష్ణ ప్రసాద్, జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి కలిసి జిల్లాలో విడుదల చేశారు. పేద కుటుంబాలు పేదరికం నుంచి బయటికి రావడం, సంతోషంగా జీవించే అవకాశాలు కల్పించడమే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ముఖ్య ఉద్దేశమని పార్లమెంట్ సభ్యులు పునరుద్ఘాటించారు. ప్రధానంగా ప్రతి ఒక్కరికి నాణ్యమైన విద్య అందించడం, నైపుణ్యాలకు మెరుగులు దిద్దడం, ఉద్యోగ అవకాశాలు పొందేలా అభివృద్ధి అవకాశాలు కల్పించాలన్నారు. రానున్న ఐదేళ్లలో బాపట్ల జిల్లా నుంచి ఒక లక్ష మంది యువతీ, యువకులతో సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు నెలకొల్పేలా చర్యలు తీసుకోవడం అధికారుల బాధ్యతగా వివరించారు. ప్రజలందరికీ మెరుగైన వైద్యం, సురక్షితమైన తాగునీరు సరఫరా, పారిశుద్ధ్యానికి అధిక ప్రాధాన్యత కల్పించాలని అధికారులకు ఆయన మార్గ నిర్దేశం చేశారు. జిల్లా అధికారులలో సమన్వయం లోపించిందన్నారు. పేదరిక నిర్మూలన కోసం ప్రవేశపెట్టిన పథకాలను క్షేత్రస్థాయిలో సమర్థంగా అమలయ్యేలా అధికారులు పర్యవేక్షించాలన్నారు. బాపట్ల జిల్లాలో పేదరికాన్ని ఎలా నిర్మూలించాలో, దారిద్ర్య రేఖ దిగువున ఉన్న కుటుంబాలను అభివృద్ధిలోకి తీసుకురావాలనే అంశంపై అధికారులకు సమగ్ర ప్రణాళిక ఉండాలన్నారు. లక్ష్యాలను చేరుకునే దిశగా అధికారులు పనిచేయాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వం నిధులతో 67 పథకాలు నడుస్తుంటే 44 పథకాల వివరాలనే ఇవ్వడంపై అధికారులను ప్రశ్నించారు. సమాచారం ఇవ్వలేని పరిస్థితిలో జిల్లా అధికారులు ఉండరాదని, ఇలాంటివి భవిష్యత్తులో పునరావృతం కారాదన్నారు. జిల్లా అధికారులు సమగ్ర సమాచారంతో సమావేశాలకు హాజరు కావాలన్నారు. బాపట్లలోని ప్రతి ఇంటికి కొళాయిల ద్వారా సురక్షితమైన తాగునీరు సరఫరా చేయడానికి జలజీవన్ మిషన్ కింద కేంద్రం నిధులను వెచ్చిస్తున్నట్లు కృష్ణ ప్రసాద్ తెలిపారు. ప్రకాశం బ్యారేజీ వద్ద ట్రీట్మెంట్ ప్లాంట్ ఏర్పాటు చేసి అక్కడి నుంచి 18 మండలాలకు తాగునీరు అందిస్తామన్నారు. అద్దంకి, పర్చూరు నియోజకవర్గాలకు ఎన్ ఎస్ పి వద్ద ట్రీట్మెంట్ ప్లాంట్ నిర్మిస్తామన్నారు. తాగునీటి సమస్య శాశ్వతంగా పరిష్కారమవుతుందన్నారు. జిల్లాకు అదనపు నిధులు వెచ్చించేలా డిపిఆర్ సిద్ధమవుతుందన్నారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద మంజూరైన గృహాలలో 15వేల నిర్మాణాలు మొదలు కాకపోవడంపై అధికారులను నిలదీశారు. ప్రస్తుతం కేంద్రం, రాష్ట్రం కలిసి ఒక ఇంటికి రూ.2.5 లక్షలు నిధులు ఇస్తుంటే పురోగతి సాధించకపోవడం ఏమిటని ప్రశ్నించారు. పేదలు పక్కా గృహాలు నిర్మించుకునేలా చైతన్యపర్చాలన్నారు. గ్రామీణ్ గృహాలకు నిర్దేశించిన లక్ష్యాలు చేరుకునేలా అధికారులు ముందుకు సాగాలన్నారు. ఉపాధి హామీ పథకం ద్వారా నిరుపేదలకు జీవనోపాధి కల్పించాలని ప్రభుత్వ ముఖ్య ఉద్దేశం అన్నారు. ఇందుకోసం జిల్లాకు రూ.261 కోట్ల నిధులు కేటాయిస్తే ప్రస్తుతం రూ.186 కోట్లు వినియోగంపై సమీక్షించారు. 2.66 లక్షల కుటుంబాలకు జాబ్ కార్డులు జారీ చేశామన్నారు. ప్రత్యేక డ్రైవ్ ద్వారా 1,649 ఎస్టి కుటుంబాలకు రెండు నెలలలో జాబ్ కార్డులు ఇచ్చామన్నారు. నైపుణ్యాభివృద్ధి సంస్థ చేపడుతున్న శిక్షణలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. 10 ట్రేడ్ లలో యువత నైపుణ్యాలపై శిక్షణలు ఇచ్చేలా అధికారులు ప్రణాళికల రూపొందించుకోవాలన్నారు. పరిశ్రమల స్థాపనకు యువతను ప్రోత్సహించాలని ఆదేశించారు. ఉద్యమ్ పోర్టల్ లో యువత తమ పేర్లు నమోదు చేసుకునేలా విస్తృతమైన అవగాహన కల్పించాలన్నారు. జగ్జీవన్ జ్యోతి పథకం కింద ఉచిత విద్యుత్ పొందుతున్న 45 వేల ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు సూర్య ఘర్ యోజనను వర్తింపచేయాలని పార్లమెంటు సభ్యులు తెలిపారు. డి ఆర్ డి ఏ ద్వారా ఆయా కుటుంబాలకు రుణ సదుపాయం కల్పించి పూర్తిస్థాయిలో సౌర విద్యుత్ వినియోగించుకునేలా యూనిట్ లు మంజూరు చేయాలన్నారు. ఈ పథకం అమలులో రాష్ట్రంలోని బాపట్ల జిల్లా నంబర్ వన్ గా నిలిచేలా అధికారులు పనిచేయాలన్నారు. నిరుపేదలకు భారం గాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. సామాజిక భద్రత పింఛన్ అమలులో అక్రమాలు జరగకుండా అధికారులు నిరంతర పర్యవేక్షణ ఉండాలన్నారు. పింఛన్ లబ్ధిదారుల నుంచి డబ్బులు వసూలు చేసినట్లు ఫిర్యాదులు వస్తే సహించేది లేదన్నారు. ప్రత్యేకంగా హెల్ప్ లైన్ ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. గ్రామాలలో ప్రజలకు అత్యవసరమైన రహదారులను నిర్మించాలని పిఆర్ ఇంజినీర్లకు సూచించారు. మండలాలు, ఇతర గ్రామాలను అనుసంధానిస్తూ రహదారులను నిర్మించడానికి నివేదికలు సిద్ధం చేయాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో సైన్స్ ల్యాబ్స్, కంప్యూటర్ ల్యాబ్స్ నిర్మించడానికి ప్రతిపాదనలు సిద్ధం చేసి పంపాలని డీఈఓ ను ఆయన ఆదేశించారు. పోషకాలు అధికంగా ఉండే పౌష్టికాహారం తీసుకోవడంపై విద్యార్థులకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలన్నారు. పీఎం శ్రీ పథకం అమలుపై ఆరా తీశారు. మెరుగైన వైద్యం కొరకు జిల్లా వైద్యశాల ఏర్పాటుపై అవసరమైన ప్రతిపాదనలు పంపాలని పార్లమెంట్ సభ్యులు చెప్పారు. 100 పడకలతో సామాజిక వైద్యశాల మంజూరు కొరకు కేంద్రం దృష్టికి తీసుకువెళ్తానన్నారు.



అద్దంకిలో 50 పడకల సామాజిక వైద్యశాల, ట్రామా కేర్ సెంటర్ ఏర్పాటుకు కృషి చేస్తామన్నారు. ఎన్ ఆర్ ఎల్ ఎం పథకం కింద గ్రామీణుల జీవనోపాధి వృద్ధి కొరకు సహకరించాలన్నారు. ముద్రా రుణాలు విరివిగా ఇవ్వాలన్నారు. మహిళ లను లక్షాధికారులను చేసే పథకంపై యంత్రాంగం ప్రత్యేక దృష్టి సారించా లన్నారు. రుణాలు ఇవ్వడంలో సంబంధిత శాఖల అధికారులకు బ్యాంకులు సహకరించాలన్నారు. జిల్లాలోని 1.90 లక్షల మంది రైతులకు ఫసల్ బీమా వర్తింపచేయాలన్నారు. పొలాలలో సౌర విద్యుత్ తో మోటార్లు వినియోగించుకోవడానికి విద్యుత్ శాఖ తమ సహకారం అందించాలన్నారు. రైతుల సంక్షేమం కొరకు ఇప్పటికే 165 ఫీడర్స్ మంజూరు చేశామన్నారు. అర్హులైన వారందరికీ మంజూరు చేయాలని ఆదేశించారు. సూర్య ఘర్ పథకం అర్హులైన వారందరికీ వర్తించేలా సమర్థంగా అమలు చేయాలని అధికారులకు పలు సూచనలు చేశారు. క్షయ వ్యాధి నిర్ధారణ పరీక్షల కొరకు నిజాంపట్నంలో టీబీ ల్యాబ్ ఉన్నప్పటికీ సాంకేతిక నిపుణులు లేకపోవడంతో నిరుపయోగంగా మారిందన్నారు. తక్షణమే వారిని నియమించి వినియోగంలోకి తీసుకురావాలన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలు చేరుకునేలా అధికారులు పనిచేయాలని సూచించారు. ప్రభుత్వ పథకాలతో ప్రజలు సంతోషంగా ఉండేలా సహకరించాలని ఆయన చెప్పారు. కేంద్రం నిధులతో అమలయ్యే పథకాలు ప్రజలకు వర్తించేలా అధికారులు పనిచేయాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. పేదరిక కుటుంబాలు ఉండరాదని ప్రభుత్వం వివిధ పథకాలను అమలు చేస్తుందన్నారు. వాటిని నిరుపేదలు సద్వినియోగం చేసుకుని దారిద్ర్య రేఖ దిగువ నుంచి బయటకు వచ్చేంతవరకు మీ తోడ్పాటునందించాలన్నారు. సమావేశంలో చర్చించిన ప్రతి అంశాన్ని అధికారులు పరిగణనలోకి తీసుకోవాలన్నారు. క్షేత్రస్థాయిలో అమలుపై ఎప్పటికప్పుడు సమీక్షించుకోవాలన్నారు. ప్రభుత్వ భవనాల నిర్మాణం పూర్తయితే తక్షణమే స్వాధీనం చేసుకుని వినియోగంలోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. జిల్లా ఆస్పత్రి కొరకు ప్రతిపాదనలు పంపాలని ఆయన చెప్పారు. ఈ సమావేశంలో జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్, జిల్లా రెవిన్యూ అధికారి జి గంగాధర్ గౌడ్, ప్రకాశం జిల్లా జడ్పీ సీఈవో చిరంజీవి, గుంటూరు జెడ్పీ సీఈవో జ్యోతిబసు, రేపల్లె మున్సిపల్ చైర్ పర్సన్ కట్ట మంగమ్మ, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కోడిపందేలు, బెట్టింగులు నియంత్రణ చర్యలు..

రాయల్ జర్నలిజం,ఏలూరు, జనవరి 10 : ఆంధ్ర ప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రముల ఉమ్మడి హై కోర్టు వారు వివిధ ప్రజా ప్రయోజనాలవ్యాజ్యముల కేసు విషయములో అనగా (పిఐఎల్ నెం. 320/2014, 305/2016, 177/2016) తేది: 26.12.2016 న ఇచ్చిన ఉత్తర్వులు ప్రకారం మరియు పక్షులు, జంతువుల పై క్రూరత్వ నివారణ చట్టం, 1960 మరియు ఆంధ్ర ప్రదేశ్ గేమింగ్ చట్టం, 1974 ప్రకారం కోడిపందెములు, బెట్టింగ్లు నిర్వహించుట, ప్రోత్సహించుట , పాల్గొనుట చట్ట విరుద్ధమని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి తెలిపారు. సదరు ఉత్తర్వులను అతిక్రమించినచో సంబంధిత చట్టముల ప్రకారం శిక్షార్హులు అని హెచ్చరించారు. జిల్లాలో ఎవరైనా పై ఉత్తర్వులను అతిక్రమించిన యెడల సదరు సమాచారమును జిల్లా కలెక్టర్ వారి కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూం ఫోన్ నెం. 08812-224519 లేదా టోల్ ఫ్రీ నెం. 1800-2331077 కు సమాచారం తెలియజేయాలని కోరారు. సూపరింటిండెంట్ ఆఫ్ పోలీసు, ఏలూరు జిల్లా మరియు రెవిన్యూ డివిజనల్ కార్యాలయాల్లో కంట్రోల్ రూమ్ లు ఏర్పాటు చేయడమైనదన్నారు. సూపరింటెండెంట్ ఆఫ్ పోలీసు కార్యాలయంలో - 9550351100/112, ఏలూరు ఆర్డిఓ కార్యాలయంలో 7842530956, నూజివీడు సబ్ కలెక్టర్ కార్యాలయంలో 08656-232717, జంగారెడ్డి గూడెం ఆర్డిఓ కార్యాలయంలో %-% 8309705048 నెంబర్లతో కంట్రోల్ రూమ్ లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

# క్షతగాత్రులకు అండగా నిలిచిన ఫ్రెండ్స్



రాయల్ జర్నలిజం(బాపట్ల) జనవరి 10: కష్టాలలో ఉన్న పేదలను ఆదుకోవడానికి ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్ ఎప్పుడు ముందుం టుందని ఆర్గనైజేషన్ కార్యదర్శి బత్తుల సురేష్ అన్నారు. బాపట్ల పట్టణం ఇస్లాం పేటకు చెందిన పాల్వాయి డేవిడ్ కార్మికుడిగా పని చేస్తూ ప్రమాదానికి గురై చికిత్స పొందు తున్న బాధితులకు ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయాన్ని శుక్రవారం అందజేశారు.ఈ సందర్భంగా గౌరవ అధ్యక్షులు వేజెండ్ల శ్రీనివా సరావు మాట్లాడుతూ కార్మికుడిగా పనిచేస్తున్న డేవిడ్ ప్రమాదానికి గురై చికిత్స పొందుతూ ఆర్థిక ఇబ్బందులూ పడుతున్న బాధితుడు కు తమ వంతు గా ఆర్థిక సహాయాన్ని అందిం చామని చెప్పారు. తమ సభ్యుల సహకారంతో ఇటువంటి కార్యక్ర మాలు నిర్వహిస్తున్నామని,ఆర్గనైజేషన్ ద్వారా అందించే సహాయం కొంతయినా బాధితులకు అండగా ఉంటుందనే ఆలోచన విధానంతో సహాయ సహకారాలు అందజేస్తున్నాట్లు వివరించారు .కష్టాలలో ఉన్న పేదలను ఆదుకోవడానికి మరింత మంది దాతలు ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు బండ్రెడ్డి గోపి, ట్రెజరర్ జోగి సువర్ణ రాజు, సభ్యులు బండి శ్రీనివాసరావు, యాశం రాజా రమేష్,టెంట్ శ్రీను తదితరులు పాల్గొన్నారు.



# కోడిపందేలు నిర్వహించాలంటే భయపడేలా చర్యలు ఉండాలి

ఏలూరు,: జిల్లాలో ఎక్కడైనా కోడిపందేలు నిర్వహించాలంటే భయపడేలా అధికారుల చర్యలు ఉండాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి స్పష్టం చేశారు. శుక్రవారం జిల్లా, మండల స్థాయి అధికారులు, పోలీసు, ఎక్సైజ్ తదితర శాఖల అధికారులతో స్థానిక కలెక్టరేట్ నుంచి జిల్లా ఎస్పీ కె.పి.ఎస్ కిషోర్ తో కలిసి జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కె.వెట్రి సెల్వి మాట్లాడుతూ.. కోడిపందేలు, జూదం, గుండాట, మద్యం అక్రమ రవాణాపై నిరంతర గట్టి నిఘా ఉంచాలన్నారు.కోడిపందేలు ఆడటం, నిర్వహించడం చట్టరీత్యా నేరమన్నారు. జిల్లాలోని డిఎస్పీలు, ఎస్ హెచ్ఓలతో సమన్వయంతో పర్యవేక్షించడానికి సబ్ కలెక్టర్, రెవిన్యూ డివిజనల్ అధికారులు, తహశీల్దార్లు వారి సంబంధిత కార్యాలయాల్లో కంట్రోల్ రూమ్ లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. కోడిపందేలు, జూద క్రీడల వంటి వాటి జోలికి ముఖ్యంగా యువత వెళ్లకుండా గ్రామాలు, పట్టణాలు, నగరాల్లో సాంప్రదాయ క్రీడలు , కబాడీ, వాలీబాల్, క్రికెట్ తదితర పోటీలు నిర్వహించాలని పేర్కొన్నారు. రంగోలి తదితర కార్యక్రమాలు కూడా నిర్వహించేలా చూడాలన్నారు. కోడిపందేల నిర్వహకులపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. అదే విధంగా ఎ.పి. గాంబ్లింగ్ యాక్ట్ 1974 సెక్షన్-3(1), సెక్షన్-9(2) కోడిపందేలు నిర్వహించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. హైకోర్టు ఆదేశాలు మేరకు జిల్లాలో ఇప్పటికే మండల స్థాయిలో ఏర్పాటుచేసిన సంయుక్త తనిఖీ బృందాలు సమర్థవంతంగా పనిచేయాలన్నారు. అన్ని గ్రామాలు పర్యటించి కోడిపందేలు నిర్వహణకు ప్రతిపాదించిన స్థలాలను గుర్తించి అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. సెక్షన్-163 బిఎన్ఎస్ఎస్ కింద కోడిపందేలు కోసం సిద్ధం చేసిన మైదానాలను ట్రాక్టర్లు, జేసిబిలు ద్వారా తొలగించాలన్నారు. కోడిపందేలు, జూదం, బెట్టింగ్, నిర్వహణ కోసం సేకరించిన ఏదైనా డబ్బును సంబంధిత వ్యక్తుల నుండి సంయుక్త తనిఖీ బృందాలు స్వాధీనం చేసుకొనే అధికారం ఉందన్నారు. గ్రామ స్థాయిలో కూడా పర్యవేక్షణ కమిటీలు ఏర్పాటుచేయాలని తహశీల్దార్లను ఆదేశించారు. ఏవైనా చట్ట విరుద్ధ కార్యకలాపాలు గుర్తిస్తే కోడిపందేలు, జూదం, నిర్వహించే వ్యక్తులపై తక్షణమే ఎఫ్ఐఆర్ ఫైల్ చేయాలని మొబైల్ పోలీసు బృందానికి సూచించారు. కోడి పుంజుల కాళ్లకు కత్తులు, బ్లేడులు కట్టి ప్రదర్శించడం, గాలిలోకి విసిరి వేయడం నిషేధమన్నారు. కోడిపందేలు, బెట్టింగ్ లను సమర్థవంతంగా నిరోధించేందుకు గ్రామ స్థాయిలో తహశీల్దార్లు, ఎస్హెచ్ఓలు సమావేశం నిర్వహించి 1960, 1974 చట్టాల యొక్క నిబంధనలను తెలియజేయాలన్నారు. అదే విధంగా ఈ విషయాలపై టాం..టాం, పత్రికా ప్రకటన, బ్యానర్లు, ఫ్లెక్సీలు, గ్రామాల్లోని ప్రముఖ ప్రదేశాల్లో ప్రదర్శించి ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. కీలక ప్రదేశాల్లో ప్రజల రాకపోకలను గుర్తించేందుకు నిఘా కేమేరాలతో చెక్ పోస్టులను ఏర్పాటు చేయాలని సామాజిక దురాచారాల ఆగడాలను నివారించేందుకు సున్నిత ప్రదేశాల్లో పోలీస్ పికెట్లు నిర్వహించాలన్నారు. సంక్రాంతి పండుగ నేపథ్యంలో అక్రమ మద్యం విక్రయాలను నియంత్రించేందుకు ఎక్సైజ్ శాఖ పటిష్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి గ్రామంలో ఖాళీ స్థలాలు, కోడిపందేలు కోసం సిద్ధం చేసిన మైదానాలను గుర్తించి స్వాధీనం చేసుకోవాలన్నారు. వ్యవసాయ క్షేత్రాలు, తోటలు, ఇతర బహిరంగ ప్రదేశాలు కోడిపందేలు, జూదాల నిర్వహణకు నిషిద్ధమన్నారు. ఇందుకు సంబంధించి సంబంధిత గ్రామ పంచాయితీల్లో తగిన నోటిఫికేషన్ జారీ చేయాలని పంచాయితీ కార్యదర్శులను ఆదేశించారు. కోడిపందేలు నిర్వహించడం అటువంటి కార్యకలాపాలు ఏవైనా గమనించినట్లయితే పంచాయితీ కార్యదర్శి తప్పక చర్యలు తీసుకోవాలన్నారు. ఫ్లెక్సీలు ముద్రించే షాపుల వద్ద ఆకస్మిక తనిఖీలు చేసి ఫ్లెక్సీలను ముద్రించడం ద్వారా కోడిపందేలు, ఇతర చట్ట విరుద్ధ కార్యకలాపాలను ప్రచారం చేసే షాపులపై దాడులు చేయాలన్నారు. జిల్లాలోని అన్ని పాఠశాలల మైదానాలను పర్యవేక్షిస్తూ అక్కడ ఎటువంటి చట్టవిరుద్ధమైన కార్యకలాపాలకు తావులేకుండా చూడాలని డిఇఓకు ఆదేశించారు. జిల్లాలో వున్న అతిథి గృహాలు, హొటళ్లు, లాడ్జిలను తనిఖీ చేసి కోడిపందేలు, జూదం నిర్వహణకు సంబంధించి ఎవరైనా వ్యక్తులకు, నిర్వాహకులకు, నేరస్తులకు ఆశ్రయం ఇస్తున్నట్లు గుర్తిస్తే స్థానిక పోలీసులకు సమాచారం అందజేసి తగు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివకిషోర్ మాట్లాడుతూ, సంక్రాంతి పండుగ నేపథ్యంలో జిల్లాలో ఎక్కడైనా కోడిపందేలు, పేకాటలు నిర్వహించినా, బెట్టింగులకు పాల్పడినా చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గతంలో ఇదే తరహాలో నేరాలకు పాల్పడి అరెస్టయిన వ్యక్తులను పోలీస్ స్టేషన్ కు పిలిచి మండల ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ అయిన తహశీల్దార్ వద్ద ముందస్తుగా బైండోవర్ చేయాలని సూచించారు. అప్పటికీ వారు పందేలకు పాల్పడితే వారి వద్దవున్న నగదును సీజ్ చేయడంతోపాటు వారిపై కేసు నమోదు చేయాలన్నారు. కోడిపందేలు, జూద క్రీడలకు ఆశ్రయం ఇచ్చే స్థల యజమానులను బాధ్యులను చేస్తూ వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని స్పష్టం చేశారు. హైకోర్టు ఉత్తర్వులు మేరకు ఏర్పాటు చేసిన సంయుక్త తనిఖీ బృందాలు గట్టిగా పనిచేసి ఎటువంటి సమస్యలు ఉత్పన్నం కాకుండా సమర్థవంతంగా విధులు నిర్వహించాలన్నారు. సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి వి. విశ్వేశ్వరరావు , ఏస్ బి సిఐ మల్లేశ్వర రావు తదితరులు పాల్గొనగా ఆయా రెవిన్యూ డివిజన్ల నుంచి నూజివీడు సబ్ కలెక్టర్ స్మరణ్ రాజ్, ఏలూరు, జంగారెడ్డిగూడెం ఆర్డిఓలు అచ్యుత అంబరీష్, ఎం.వి. రమణ, పలువురు డిఎస్పీలు, తహశీల్దార్లు, ఎస్ హెచ్ఓలు తదితరులు హాజరయ్యారు.

రాయల్ జర్నలిజం దినపత్రిక ROYAL JOURNALISM

# ప్రభుత్వ శాఖలకు ఆర్టీజీఎస్ సాంకేతిక సహకారం

**తద్వారా వాటి పనితీరు మెరుగుపరుద్దాం**
**సీఎం ఆశయాలకనుగుణంగా పనిచేయాలి**
**యూస్ కేసెస్‌ను త్వరితగతిన అమల్లోకి తీసుకొచ్చేలా పనిచేయండి**
**త్వరలో అందుబాటులోకి వాట్సాప్ గవర్నెన్స్**
**ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్**



**అమరావతి,:** ప్రభుత్వంలో వివిధ శాఖలు తమ పనితీరు మెరుగుపరచుకోవడానికి వీలుగా రియల్ టైమ్ గవర్నెన్స్ సొసైటీ (ఆర్టీజీఎస్) సాంకేతిక సహకారాన్ని అందించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్ అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆశయాలకు అనుగుణంగా ఈ సంస్థ పనిచేసి మెరుగైన ఫలితాలను సాధించాలని సూచించారు. సచివాలయంలోని



ఆర్టీజీఎస్ కేంద్రాన్ని ఆయన శుక్రవారం సందర్శించారు. ఆర్టీజీ శాఖ కార్యదర్శి సురేష్‌కుమార్, ఆర్టీజీఎస్ సీఈఓ కె. దినేష్ కుమార్‌లు సీఎస్ కు స్వాగతం పలికి ఆర్టీజీఎస్ చేపడుతున్న కార్యకలాపాల గురించి వివరించారు. ఈ సందర్భంగా ప్రధాన కార్యదర్శి విజయానంద్ మాట్లాడుతూ.. సాంకేతిక యుగంలో, ప్రభుత్వ శాఖలో మెరగైన ఫలితాలు రాబట్టడానికి అవకాశాలు అపారంగా ఉన్నాయని తెలిపారు. ఆర్టీజీఎస్ ను ప్రభుత్వంలో సాంకేతికపరంగా ఒక కటింగ్ ఎడ్జ్ గా ఉండాలనేది ముఖ్యమంత్రి ఆశయమన్నారు. తానుకూడా ఇకపైన ఆర్టీజీఎస్ కార్యకాలాలను ప్రత్యక్షంగా పర్యవేక్షిస్తానని చెప్పారు.

**త్వరలో వాట్సాప్ గవర్నెన్స్:** పౌరులకు ప్రభుత్వ సేవలను, పాలనను మరింత చేరువు చేయాలనే సదాశయంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వాట్సాప్ గవర్నెన్స్‌ను తీసుకురావాలని సంకల్పించారని విజయానంద్ తెలిపారు. వాట్సాప్ గవర్నెన్స్‌ను సంబంధించి పనులు ఎంతమేరకు వచ్చాయని ఆయన ఆర్టీజీఎస్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. దీనిపై ఆర్టీజీఎస్ సీఈఓ దినేష్ కుమార్ మాట్లాడుతూ వాట్సాప్ గవర్నెన్స్‌కు సంబంధించి అన్ని అన్ని పనులు దాదాపుగా పూర్తి చేశామని చెప్పారు. దానికి సంబంధించి డెమోను సీఎస్ కు చూపించారు. 150 రకాల సేవలను ప్రజలకు దీని ద్వారా అందించడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. దాంతో పాటు ప్రజలు తమ ఫిర్యాదులు కూడా వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా చేసే వీలు కల్పిస్తున్నామని చెప్పారు. దీనిపై సీఎస్ స్పందిస్తూ వాట్సాప్ గవర్నెన్స్ ప్రజలందరికీ సులభంగా అర్థమయ్యేలా ఇంగ్లీషు, తెలుగు రెండు భాషల్లో ఉండేలా చూడాలని సూచించారు.

**ప్రతి శాఖతో సమన్వయం చేసుకోండి:** ప్రభుత్వంలోని ప్రతి శాఖతోనూ ఆర్టీజీఎస్ సమన్వయం చేసుకోవాలని సీఎస్ విజయానంద్ సూచించారు. ఆర్టీజీఎస్ వద్ద ఉన్న ఇన్నోవేషన్ టెక్నాలజీలను ఆయా శాఖలకు పంపి, వారి ఆర్టీజీఎస్ నుంచి ఇంకా ఏం కావాలని కోరుకుంటున్నారో వారితో నేరుగా చర్చించి, ఆయా శాఖల అవసరాలకు అనుగుణంగా సాధ్యమైనంతమేర సాంకేతిక సహకారం అందివ్వాలని సూచించారు. ప్రభుత్వ శాఖల్లో లోపాలను ఎత్తి చూపడం కాకుండా, వాటి పనితీరు మరింత మెరుగవ్వడానికి ఆర్టీజీఎస్ దోహదపడేలా తన సాంకేతిక సదుపాయాలను అందించాలన్నారు. ఆర్టీజీఎస్ నుంచి ప్రతి శాఖకు ఒక ప్రతినిధిని పంపి, అక్కడి శాఖాధిపతి, అధికారులతో చర్చించి పౌరులకు అందిస్తున్న సేవలకు సంబంధించి ఆ శాఖ ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకుని వాటికి సాంకేతిక పరిష్కారాలు కనుగొని ఆయా శాఖల పనితీరు మెరుగవ్వడానికి దోహదపడాలన్నారు. ఈ సమావేశంలో ఆర్టీజీఎస్ డిప్యూటీ సీఈఓ ఎం. మాధురి, అధికారులు పాల్గొన్నారు.



గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థపై సచివాలయంలో సీఎం చంద్రబాబు నాయుడు సమీక్ష చేపట్టారు. కీలక ఈ సమీక్షకు మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి, ఉన్నతాధికారులు హాజరయ్యారు.

# ఆ ఘటనల్లో జగనే మొదటి ముద్దాయి

రూ.25 లక్షల చొప్పున నష్టపరిహారంతో పాటు కుటుంబంలోకి ఒకరికి కాంట్రాక్టు ఉద్యోగం కూడా ఇవ్వనున్నామన్నారు. తీవ్రంగా గాయపడిన క్షతగాత్రులకు రూ.5 లక్షలు, స్వల్పగాయాలైన వారికి రూ.2 లక్షలు అందించడంతో పాటు మొత్తం వైద్యం ప్రభుత్వమే భరిస్తుందని మంత్రి తెలిపారు. ప్రజల్లో కష్టాల్లో ఉన్నప్పుడు వారి వెంటే ఉంటూ, అన్ని విధాలా అండగా నిలుస్తూ.. సీఎం చంద్రబాబునాయుడు భరోసా ఇస్తుంటారన్నారు. విజయవాడలో కృష్ణానదికి వరదలు వచ్చిన సమయంలో బాధితులు కోలుకునే వరకు అక్కడి కలెక్టర్ కార్యాలయంలో ఓ బస్సులో పది రోజులపైగా సీఎం చంద్రబాబు బస చేసిన విషయాన్ని మంత్రి గుర్తు చేశారు.



**జగన్ కు శవ రాజకీయాలు అలవాటే..:**
తిరుపతిలో జరిగిన ఘటనపై రాష్ట్ర ప్రజలంతా తల్లడిల్లుతుంటే జగన్ మాత్రం శవ రాజకీయాలకు పాల్పడుతున్నారని మంత్రి సవిత మండిపడ్డారు. జగన్ అసమర్థ పాలనలో అన్నమయ్య డ్యామ్ కొట్టుకుపోయిన సందర్భంలో 30 మందికి పైగా అమాయకులు బలయ్యారన్నారు. వందల ఎకరాలు పంట నీటి మునిగాయన్నారు. గొర్రెలు, మేకలు, పశువులు వరదలో కొట్టుకుపోయి, రైతులకు ఎంతో నష్టాన్ని మిగిల్చాయన్నారు. ఆ దుర్ఘటన సమయంలో బాధితులను జగన్ పరామర్శించలేదని, బాధిత కుటుంబాలను పట్టించుకోలేదని మండిపడ్డారు. దెయ్యాలు వేదాలు వల్లించినట్లు తిరుపతి ఘటనపై జగన్ మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు. బాబాయ్ కి గొడ్డలి పోటు, కోడికత్తి, గులకరాయి ఘటనలతో రాజకీయాలు జగన్ అలవాటైందన్నారు. సీఎం చంద్రబాబు గురించి మాట్లాడే అర్హత జగన్ కు లేదని మంత్రి స్పష్టం చేశారు. గడిచిన అయిదేళ్లలో ఎన్నో హింసాత్మక ఘటనలు రాష్ట్రంలో చోటుచేసుకున్నాయన్నారు. వాటన్నింటికీ జగనే మొదటి ముద్దాయి అని అన్నారు. జగన్, ఆయన పార్టీ నేతలు శవ రాజకీయాలు పక్కనబెట్టి, బాధితులకు సాయం చేయాలని హితవు పలికారు.

**అభివృద్ధిని చూసి ఓర్వలేకే...:**
రాష్ట్రంలో సంక్షేమ, అభివృద్ధిని సీఎం చంద్రబాబునాయుడు పరుగులు పెట్టిస్తున్నారని మంత్రి సవిత తెలిపారు. రాజధాని అమరావతి, పోలవరం నిర్మాణ పనులకు పున:ప్రారంభమయ్యాయన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నామని తెలిపారు. ఇది ఓర్వలేకే సీఎం చంద్రబాబుపైనా, తమ ప్రభుత్వంపైనా వైసీపీ నాయకులు, జగన్ అవాకులు చవాకులు పేలుతున్నారన్నారు. 6 నెలలో కాలంలో తిరుమల తిరుపతి దేవస్థానంలో ఎన్నో మార్పులు చేపట్టామన్నారు. రాష్ట్ర మంతటా అన్ని ప్రాంతాల్లోనూ పరిశ్రమలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. రాజధాని సహా అన్ని ప్రాంతాలను అభివద్ధి చేయనున్నామన్నారు. కర్నూలులో మూతపడిన రెండు బీసీ హాస్టళ్ల పునరుద్ధరణకు చర్యలు తీసుకుంటామని మంత్రి వెల్లడించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కురుబ కార్పొరేషన్ చైర్మన్ దేవేంద్రప్ప సహా పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# హెల్మెట్ లేకుండా ప్రయాణం- మీ జీవితానికి ప్రమాదం

**-జిల్లా ఎస్పీ ఆర్.గంగాధరరావు**
**"వేగం కన్నా, ప్రాణం మిన్న- హెల్మెట్ ధరించు, సురక్షితంగా గమ్యస్థానానికి చేరు"**
**వాహనదారులకు అవగాహన కల్పిస్తున్న కృష్ణా జిల్లా పోలీసులు**

**మచిలీపట్నం,:** ద్విచక్ర వాహనం నడిపేటప్పుడు హ్యాండిల్ను సక్రమంగా ఉపయోగించడం ఎంత ముఖ్యమో, అనుకోకుండా ప్రమాదం సంభవించిన ప్రాణాపాయ పరిస్థితికి చేరకుండా ఉండాలంటే తలకు హెల్మెట్ ధరించడం కూడా అంతే ముఖ్యమన్నారు జిల్లా ఎస్పీ ఆర్. గంగాధరరావు. జనవరి 1 నుండి నెలాఖరు వరకు నిర్వహిస్తున్న జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలలో భాగంగా.. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు రహదారి ప్రమాదాల నివారణ లక్ష్యంగా పోలీస్ వారు, ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ ధరించడం వల్ల ఉపయోగాలు, మరియు హెల్మెట్ ధరించడం వల్ల తృటిలో తప్పిన ప్రాణాపాయ పరిస్థితులను గూర్చి వివరిస్తున్నారు.

-ప్రతి సంవత్సరం జరుగుతున్న రోడ్డు ప్రమాదాలలో అధిక శాతం మంది తమ ప్రాణాలను కోల్పోతున్నారు. అందులో ముఖ్యంగా తలకు తీవ్రమైన గాయాలు కారణంగా మరణించిన వారి సంఖ్య అధికం.

-ఇటువంటి ప్రమాదాల బారిన పడకుండా ఉండాలంటే ప్రతి ఒక్క వాహనదారుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి. హెల్మెట్ ను మన శరీరంలో ఒక భాగంగా చేసుకోవాలి.

-అధిక వేగం ప్రాణాన్ని హరిస్తుంది. పరిమిత వేగం మీ కుటుంబ సభ్యులకు చేరువ చేస్తుంది.

-వాహనం దొరికింది కదా అని ఎలాంటి భద్రతా ప్రమాణాలు పాటించకుండా అధిక వేగంతో వాహనాలు నడిపి, కోరి ప్రమాదాన్ని కొనితెచ్చుకోవద్దు. మీ మీదే ఆశలు పెట్టుకొని జీవిస్తున్న మీ కుటుంబాన్ని శోకసముద్రంలోకి తోసి వేయవద్దు.

-ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించండి. హెల్మెట్ ధరించకుండా వాహనం నడిపితే వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

-కనుక ప్రతి ఒక్కరం హెల్మెట్ ధరిద్దాం- సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుదామని ఎస్పీ ఆర్ గంగాధరరావు తెలిపారు.





**ఎస్పీ ఆర్ గంగాధరరావు ఆధ్వర్యంలో..**

# పదో రోజు కొనసాగిన పోలీస్ కానిస్టేబుల్ దేహదారుఢ్య పరీక్షలు



**మచిలీపట్నం,:** పదో రోజున ఎస్పీ ఆర్ గంగాధరరావు ఆధ్వర్యంలో పోలీస్ దేహ దారుఢ్యం పరీక్షలు ప్రశాంతంగా సాగాయి.ప్రాథమిక రాత పరీక్షలో అర్హత సాధించిన అభ్యర్థులలో 600 మంది అభ్యర్దులకు గాను ఈ రోజు 350మంది అభ్యర్దులు హాజరుకాగా,236 మంది అభ్యర్థులు మెయిన్స్ కొరకు అర్హత సాధించగా, 104 మంది అభ్యర్థులు డిస్ క్వాలిఫై అయ్యారు.

- పోలీస్ కానిస్టేబుల్ దేహదారుఢ్య పరీక్షలను కృష్ణా జిల్లా ఎస్పీ ఆర్. గంగాధర రావు ఐపియస్ పర్యవేక్షణలో అత్యంత పారదర్శకంగా నిర్వహించడం జరుగుతుంది.
- ఎస్పీ స్వయంగా దేహదారుఢ్య పరీక్షలకు హాజరైన అభ్యర్థులతో మాట్లాడి, అనారోగ్య సమస్యలతో ఏమైనా ఇబ్బంది పడుతున్నది, లేనిది అడిగి తెలుసుకున్నారు.

-ఈ సందర్భంగా ఎస్పీPMT మరియు PET పరీక్షలకు సంభందించి అభ్యర్థుల్లో సందేహాలు లేకుండా మరో సారి వారికి అన్నీ పరీక్షల గురించి క్లుప్తంగా వివరించారు. అదేవిధంగా ఎస్పీ గారు లాంగ్ జంప్ చేసే సమయంలో పాటించవలసిన టెక్నిక్స్ ను గురించి అభ్యర్థులకు పలు సూచనలు చేశారు.

-దేహదారుఢ్య పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థుల సౌకర్యార్థం ఎస్పీ ఏర్పాటుచేసిన స్టాల్ నందు కొబ్బరినీళ్లు, ఓఆర్ఎస్, గ్లూకోస్ వంటి హెల్త్ డ్రింక్స్, చక్కెరకేళి అరటి పళ్ళు అందుబాటులో ఉంచారు.-ప్రాథమిక రాత పరీక్షలో అర్హత సాధించిన అభ్యర్థులలో 600 మంది అభ్యర్దులకు గాను ఈ రోజు 340 మంది అభ్యర్దులు బయోమెట్రిక్ కు హజరయ్యారు.

-వీరికి సర్టిఫికెట్స్ వెరిఫికేషన్ తర్వాత ఎత్తు, ఛాతీ వంటి ఫిజికల్ మెజర్మెంట్ టెస్టులు నిర్వహించారు.

-అనంతరం ఫిజికల్ ఎఫిషియన్సీ టెస్ట్ లు అనగా 1600 మీటర్ల పరుగు, 100 మీటర్ల పరుగు, లాంగ్ జంప్ పరీక్షలు నిర్వహించడం జరిగింది.

-340 మంది అభ్యర్థులలో ఈ రోజు 236 మంది అభ్యర్థులు మెయిన్స్ కొరకు అర్హత సాధించగా, 104 మంది అభ్యర్థులు డిస్ క్వాలిఫై అయ్యారు.

- ఈవెంట్స్ లో పాల్గొనే అభ్యర్థులు వారి యొక్క ఆరోగ్య స్థితిగతులను ఆధారంగా చేసుకుని టెస్టులకు హాజరవ్వాలి.

-ఎవరైనా అభ్యర్థులు ఆరోగ్య సమస్యల కారణంగా కాల్ లెటర్ లో తెలిపిన తేదీన దేహదారుఢ్య పరీక్షలలో పాల్గొనలేకపోతే, అలాంటి వారు జిల్లా ఎస్పీ కి తమ సమస్యను విన్నవించుకొన్నారు. ఆపై చివరి తేదీ అయిన 20-01-2025 వ తేదీ లోపు ఈవెంట్స్ చేయడానికి అనుమతి పొందే అవకాశం ఉన్నది. కావున అభ్యర్థులు గమనించి ఎలాంటి ఒత్తిడి లేకుండా దేహదారుఢ్య పరీక్షలకు తమ ఆరోగ్య పరిస్థితి దృష్టిలో ఉంచుకొని, పరీక్షలలో పాల్గొనవల్సిందిగా తెలియజేయడమైనది.





-అలాగే అభ్యర్థులు తమ యొక్క శరీరం డిహైడ్రేషన్కు గురికాకుండా చక్కెరకేళి అరటిపళ్లు లేదా గ్లూకోస్, ఓ ఆర్.ఎస్ %ఁ% ఇతర హెల్త్ డ్రింక్స్ , కొబ్బరినీళ్లు లాంటి శీతల పానీయాలను తగినంత సేవించవలసిందిగా తెలియజేయడమైంది.

రాయల్ జర్నలిజం
ద్విభాషా దినపత్రిక ROYAL JOURNALISM

# "సంక్రాంతి" అసాంఘికం పూర్తిగా నిషేధం

- జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఐపీఎస్

సంక్రాంతి పండుగ సమయంలో కోడిపందేలు, పేకాట, మరియు ఇతర జూదక్రీడల నిర్వహణపై కఠిన హెచ్చరికలు

ప్రజల జీవితాలకు, సమాజ శాంతికి భంగం కలిగించే చర్యలకు పాల్పడితే చట్టపరమైన కఠిన చర్యలు తప్పవు




**అనకాపల్లి**సంక్రాంతి పండుగ సందర్భంగా అసాంఘిక కార్యకలాపాలు పూర్తిగా నిషేధం అన్నారు జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఐపీఎస్. సంక్రాంతి పండుగ సమయంలో కోడిపందేలు, పేకాట, మరియు ఇతర జూదక్రీడల నిర్వహణపై కఠిన హెచ్చరికలు జారీ చేశారు. ప్రజల జీవితాలకు, సమాజ శాంతికి భంగం కలిగించే ఇటువంటి చర్యలకు పాల్పడితే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవడం జరగుతుందన్నారు ఎస్పీ.

- కోడిపందేలు, పేకాట నిర్వహణ పూర్తిగా చట్టవిరుద్ధం.
-ఇలాంటి కార్యకలాపాలు జరుగుతున్నాయి అని తెలిసిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ప్రజలకు విజ్ఞప్తి.
-కోడిపందేలు నిర్వహకులు, కోడి కత్తుల తయారీదారులు, మరియు పేకాట శిబిరాల నిర్వాహకులపై బైండోవర్ కేసులు నమోదు చేసి, నిఘా కొనసాగిస్తున్నామన్నారు.
- కోడిపందేలు నిర్వహణకు స్థలాలు, భూములు అందించిన వారిపై కూడా కేసులు నమోదు చేయడం జరుగుతుంది.
-పండుగ రోజుల్లో కోడిపందేలు మరియు పేకాట నిర్వహణ అడ్డుకునేందుకు జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక పోలీస్ బృందాలు ఏర్పాటు.
-డ్రోన్ కెమెరాలు, సీక్రెట్ స్క్వాడ్ బృందాలతో 24/7 ప్రత్యేక నిఘా.
-ప్రధాన గ్రామాలు, మండలాల్లో సరిహద్దుల్లో ప్రత్యేక చెక్‌పోస్టులు ఏర్పాటు చేయడం జరిగింది.
-జూదక్రీడల కారణంగా ప్రజలు డబ్బు కోల్పోవడంతో కుటుంబాలు ఆర్థిక ఇబ్బందుల్లో పడుతున్నాయి.
-జూద వ్యసనాలు కుటుంబ సంబంధాలను దెబ్బతీయడం, ఆర్థిక సమస్యలు పెరగడం జరుగుతోంది.
-సంక్రాంతి పండుగను కుటుంబ సభ్యులతో ఆనందంగా జరుపుకోవాలి.
-కబడ్డీ మరియు గాలి పటాల ఆటల వంటి ఇతర సంప్రదాయ ఆటలను ప్రోత్సహించాలి.
-ఎవరైనా కోడిపందేలు లేదా పేకాట నిర్వహిస్తే వెంటనే డయల్ 100/112 కు కాల్ చేసి సమాచారం తెలియజేయాలని జిల్లా ఎస్పీ కోరారు.
-సమాచారం ఇచ్చిన వారి వ్యక్తిగత వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడును అని తెలియజేశారు.
-అసాంఘిక కార్యకలాపాలకు తావు లేకుండాప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలి.
- మైనర్లు, యువత జూదక్రీడల్లో పాల్గొనడం వల్ల వారి భవిష్యత్తుపై చెడు ప్రభావం పడుతుంది.
-అందరూ సంక్రాంతి పండుగను సాంప్రదాయబద్ధంగా, కుటుంబంతో కలిసి జరుపుకోవాలని జిల్లా ఎస్పీ కోరారు.

# విద్యాధరపురంలోని షాదీఖానా, బరియల్ గ్రౌండ్ పరిశీలన

## అభివృద్ధి చేసేందుకు పరిశీలన: అబ్దుల్ అజీజ్, వక్ఫ్ బోర్డు చైర్మన్



**విజయవాడ,:** విజయవాడ నగరంలోని విద్యాధరపురంలో గల షాది ఖానా, బరియల్ గ్రౌండ్ ను ఏపీ వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్, వక్ఫ్ బోర్డ్ సీఈవో అబ్దుల్ ఖాదిర్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా వక్ఫ్ బోర్డ్ చైర్మన్ మాట్లాతూ విద్యాధరా ప్రాంతంలో గల ఈ ప్రాంతాన్ని అభివృధి చేసేందుకు గల సాధ్య, అసాధ్యాల ను పరిశీలించా మన్నారు. విద్యాధరపురంలోని %చీూ చీశీ%. 128 లో గల 6.90 ఎకరాల, 3.00 సెంట్స్ లో గల భూమిని ముస్లిమ్స్ స్మశాన వాటిక కు కేటాయించి ఉందన్నారు.. మిగతా భూమి 3 ఎకరాల 90 సెంట్స్ భూమి ని అభివృధి కోసం వినియోగించాలని గెజిట్లో నమోదు చేయబడిందన్నారు.. ఈ స్థలాన్ని అభివృధి పరిచే విషయంలో తగు నిర్ణయాన్ని తీసుకోవడమే కాకుండా త్వరలో అభివృద్ధి పనులు చేపడతామని తెలిపారు.



# అన్న క్యాంటీన్ల కోసం రూ.10 లక్షల విరాళం

## మంత్రి లోకేష్‌ను కలిసి చెక్ అందజేసిన మాదాల శ్రీరామ్ భాస్కర్

**ఉండవల్లి,:** పేదల ఆకలి తీర్చే అన్న క్యాంటీన్ల కోసం విరాళాలు అందించేందుకు పలువురు దాతలు ముందుకు వస్తున్నారు. గుంటూరుకు చెందిన మాదాల శ్రీరామ్ భాస్కర్ ఉండవల్లిలోని నివాసంలో విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ను కలిసి అన్న క్యాంటీన్లకు రూ.10లక్షల విరాళం అందజేశారు. ఈ మేరకు చెక్ ను మంత్రి నారా లోకేష్ కు అందించారు. పేదలకు అన్నం పెట్టే అన్న క్యాంటీన్లకు చేయూత అందించేందుకు ముందుకు వచ్చిన శ్రీరామ్ భాస్కర్ ను ఈ సందర్భంగా మంత్రి అభినందించారు.



# సర్వదర్శన టోకెన్ల తొక్కిసలాట సంఘటన

## మృతుల కుటుంబాలకు రూ.25 లక్షలు ఎక్స్ గ్రేషియా

## వారి పిల్లలకు టీటీడీ విద్యా సంస్థల్లో ఉచిత విద్య : టీటీడీ చైర్మన్ బీ ఆర్ నాయుడు

**తిరుమల,:** శ్రీవారి భక్తులకు వైకుంఠ ఏకాదశి వైకుంఠ ద్వార దర్శనాన్ని కల్పించడంలో భాగంగా టీటీడీ తిరుపతిలో ఏర్పాటు చేసిన కౌంటర్లలో జనవరి 8 రాత్రి బైరాగి పట్టెడ లోనూ మరియు విష్ణు వాసం కౌంటర్లలో జరిగిన తొక్కిసలాటలో మృతి చెందిన ఆరుగురు భక్తులు మృతికి టీటీడీ బోర్డు సంతాపం తెలిపింది. తిరుమలలోని అన్నమయ్య భవనంలో శుక్రవారం సాయంత్రం అత్యవసర సమావేశాన్ని టిటిడి బోర్డు నిర్వహించింది. అనంతరం జరిగిన మీడియా సమావేశంలో టీటీడీ చైర్మన్ బి ఆర్ నాయుడు మాట్లాడుతూ.. బుధవారం రాత్రి జరిగిన సంఘటన అందరినీ కలచి వేసింది అన్నారు. ఈ దురదృష్ట సంఘటనలో మృతి చెందిన వారి పవిత్ర ఆత్మలకు శాంతి కలగాలని ఆ దేవదేవుని మనస్ఫూర్తిగా



మేమందరం ప్రార్థిస్తున్నాం. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు మరణించిన వారి కుటుంబాలకు 25 లక్షలు, తీవ్రంగా గాయపడిన వాళ్లకి 05 లక్షలు, చికిత్స పొందుతున్న వారికి 02 లక్షల రూపాయలు ఎక్స్గ్రేషియా ఇచ్చేందుకు నిర్ణయించాం.అదేవిధంగా మృతుల పిల్లలకు ఉచిత విద్యను కూడా టిటిడి విద్యాసంస్థల్లో ఇవ్వడానికి మా బోర్డు నిర్ణయించింది.టిటిడి బోర్డు సభ్యులు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి మరియు సుచిత్ర ఎల్లా చెరో 10 లక్షలు, ఎమ్మెస్ రాజు 3 లక్షల రూపాయలు మృతి చెందిన వారి కుటుంబ సభ్యులకు వ్యక్తిగతంగా ఆర్థిక సహాయం అందిస్తున్నారు, అని టీటీడీ చైర్మన్ తెలిపారు.ఈ కార్యక్రమంలో టిటిడి ఈవో శ్యామల రావు, అదనపు ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరి, ఇతర బోర్డు సభ్యులు, అధికారులు పాల్గొన్నారు.

# త్వరలోనే రాష్ట్రవ్యాప్తంగా నైపుణ్యగణనకు శ్రీకారం

**అమరావతి,** రాష్ట్రవ్యాప్తంగా త్వరలోనే స్కిల్ సెన్సస్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టాలని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ అధికారులను ఆదేశించారు. దేశంలోనే తొలిసారిగా చేపట్టనున్న స్కిల్ సెన్సస్ విధివిధానాలపై స్కిల్ డెవలప్ మెంట్ శాఖ అధికారులతో మంత్రి లోకేష్ ఉండవల్లి నివాసంలో సమీక్షించారు. మంగళగిరిలో చేపట్టిన నైపుణ్యగణన అనుభవాలను పరిగణనలోకి తీసుకొని మరింత అర్థవంతంగా, సులభతరంగా రాష్ట్రవ్యాప్తంగా స్కిల్ సెన్సస్ చేపట్టాలని అన్నారు. స్కిల్ సెన్సస్ ద్వారా సేకరించిన డాటా యువతకు జీవితకాలం ఉపయోగపడేలా ఉండాలని సూచించారు. ఆర్గనైజ్డ్ సెక్టార్లతోపాటు అన్ ఆర్గనైజ్డ్ స్కిల్ డాటాను కూడా సేకరించాలని అన్నారు. స్కిల్డ్ వర్కర్లకు టిడిపి కేంద్ర కార్యాలయంలో తాము సొంత నిధులతో శిక్షణ ఇస్తూ ఉద్యోగావకాశాలు సైతం కల్పిస్తున్నామని, ఆ మోడల్ ను నమూనాగా తీసుకొని ఓం క్యాప్ ద్వారా యువతకు విదేశాల్లో ఉద్యోగాలు కల్పించేలా శిక్షణా కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. కేవలం అరబ్ దేశాల్లో మాత్రమే కాకుండా యూరోపియన్, సౌత్ ఈస్ట్ ఏషియా దేశాల్లో స్కిల్డ్ వర్కర్లకు డిమాండ్ ఉందని, ఆయా దేశాల్లో అవసరాన్ని బట్టి స్థానికంగా శిక్షణా కార్యక్రమాలను నిర్వహించినట్లయితే సుమారు 2లక్షలమంది వరకు విదేశాల్లో ఉద్యోగావకాశాలు కల్పించవచ్చని అన్నారు. ఇందుకోసం వివిధ ప్రభుత్వ కళాశాలల్లో విద్యనభ్యసించే విద్యార్థులకు జర్మన్, జపనీస్ వంటి భాషలను కూడా నేర్పించాలని సూచించారు. ప్రపంచవ్యాప్తంగా కటింగ్ ఎడ్జ్ టెక్నాలజీస్, అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుని అంతర్జాతీయస్థాయి డిమాండ్ కు అనుగుణంగా యువతను తీర్చిదిద్దాలన్నారు. స్కిల్ సెన్సస్ పూర్తయ్యాక యువతను వారికి ఆసక్తి ఉన్న రంగాల్లో స్కిల్ డెవలప్ మెంట్ శిక్షణ తీసుకునేలా చైతన్యపర్చాలని అన్నారు.రాష్ట్రంలో అయిదేళ్లలో 20లక్షల ఉద్యోగాల కల్పన లక్ష్యాన్ని చేరుకోవడంతోపాటు పేద, మధ్యతరగతి కుటుంబాలను ఆర్థికంగా బలోపేతం చేయడమే స్కిల్ సెన్సస్ ప్రధాన లక్ష్యమని చెప్పారు. స్కిల్ సెన్సస్ డాటా సమీకృతం చేసే సమయంలో సీడాప్, ఎపిఎస్ఎస్డిసి, నాప్ డాటా డబ్లింగ్ కాకుండా చూసుకోవాలని మంత్రి లోకేష్ అన్నారు. సమావేశంలో స్కిల్ డెవలప్ మెంట్ కార్యదర్శి కోన శశిధర్, స్కిల్ డెవలప్ మెంట్ ఎంపి గణేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# భూసమస్యలపై స్పందించిన రెవిన్యూ యంత్రాంగం

## మంత్రి నారా లోకేష్‌కు ప్రజావాణిలో వచ్చిన అర్జీపై చర్యలు

## జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్ సమక్షంలో యజమానికి భూమి అప్పగింత

## రీసర్వేలో తక్కువ విస్తీర్ణం వచ్చిందని భోగాపురం నుంచి అందిన ఫిర్యాదు



**విజయనగరం** భూముల రీసర్వే సందర్భంగా తనకు భూహక్కు పత్రాల్లో పేర్కొన్న భూమి కంటే తక్కువ విస్తీర్ణాన్ని చూపించారని భోగాపురం మండలం లక్ష్మీపురంకు చెందిన భూహక్కుదారు అల్లాడ జయశ్రీ, ఆమె భర్త కోటేశ్వరరావు రాష్ట్ర విద్యాశాఖ మంత్రి శ్రీ నారా లోకేష్‌కు చేసిన ఫిర్యాదుపై జిల్లా ఉన్నతాధికారులు స్పందించి ఆమె భూసమస్యను శుక్రవారం పరిష్కరించారు. తనకు సర్వే నెంబరు 68లో 41 సెంట్ల విస్తీర్ణం గల భూమిపై హక్కు వుండగా 35 సెంట్లు మాత్రమే రీసర్వేలో చూపించారని వారు మంత్రి లోకేష్‌కు ఫిర్యాదు చేశారు. మంత్రి కార్యాలయం నుంచి వచ్చిన సమాచారం మేరకు జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్ తానే స్వయ ంగా రెవి న్యూ డివి జనల్ అది కారి దాట్ల కీర్తి, భోగాపురం తహశీల్దార్ సురేష్ లతో కలసి శు క్రవారం భోగాపురం లక్ష్మీపురం గ్రామాన్ని సందర్శించి పిటిషనర్లతో కలసి ఫిర్యాదులో పేర్కొన్న భూమిని పరిశీలించారు. వెబ్‌ల్యాండ్, 1-బి రిజిష్టర్ లను తనిఖీ చేశారు. అనంతరం వారు ఫిర్యాదులో పేర్కొన్న విధంగా సర్వే నెంబరు 68/2 లో గల భూమిని సర్వే చేయించారు. ఆ సర్వే నెంబరులో ఫిర్యాదు దారులు తమకు హక్కు వున్నట్లుగా పేర్కొన్న 41 సెంట్ల భూమిని సర్వే సిబ్బందితో కొలతలు వేయించి, హద్దులు చూపించి ఫిర్యాదుదారు అల్లాడ జయశ్రీకి అందజేశారు. దీనికి ఫిర్యాదు దారు జయశ్రీ అంగీకరించారు.





# ఏపీలో కొత్త గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవే..



అమరావతి : ఆంధ్రప్రదేశ్‌లో హైవేల పనుల్ని మరింత వేగవంతం చేస్తున్నారు. కొత్త ప్రాజెక్టులతో పాటుగా మిగిలిన వాటిని కూడా వేగంగా పూర్తి చేసే పనిలో ఉన్నారు. అమరావతి నుంచి బెంగళూరుకు కనెక్ట్ చేసే బెంగళూరు-కడప-విజయవాడ గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవే పనుల్ని మరింత వేగవంతం చేశారు. ఈ హైవేను 2026 ఫిబ్రవరి నాటికి పూర్తి చేయాలనే లక్ష్యంతో అడుగులు వేస్తున్నారు. ఈ మేరకు పనుల్లో స్పీడ్ పెంచారు.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నేషనల్ హైవేలు, రాష్ట్ర రహదారులపై ఫోకస్ పెట్టింది. కొత్త ప్రాజెక్టులతో పాటుగా గతంలో అనుమతులు వచ్చిన వాటి పనుల్ని వేగవంతం చేస్తోంది. ఆంధ్రప్రదేశ్ కర్ణాటక రాష్ట్రాలకు సంబంధించి కీలకమైన బెంగళూరు-కడప-విజయవాడ గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవే పనులు స్పీడ్ అందుకున్నాయి. ఈ గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవే పనుల్ని 2026నాటికి పూర్తి చేయాలని టార్గెట్ పెట్టుకున్నారు.. ఈ మేరకు పనులు కొనసాగుతున్నాయి. ఈ గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవేతో అమరావతి నుంచి బెంగళూరుకు కనెక్టివిటీ ఉంటుంది. విజయవాడ నుంచి వెళ్లాలంటే గుంటూరు, నరసరావుపేట, వినుకొండ, మార్కాపురం, కడప మీదుగా వెళ్లొచ్చు. అలాగే గుంటూరు, ఒంగోలు, నెల్లూరు, తిరుపతి మీదుగా బెంగళూరకు వెళ్లొచ్చు.కేంద్రం నేషనల్ హైవేల నిర్మాణంలో భాగంగా బెంగళూరు-కడప-విజయవాడకు కొత్తగా హైవే కనెక్టివిటీ ఉండాలని భావించింది. అందుకే రెండేళ్ల క్రితం ఈ గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవేకు రూ.1930 కోట్ల అంచనాతో గ్రీన్ సిగ్నల్ రావడంతో పనులు ప్రారంభమయ్యాయి. ఈ హైవేకు సంబంధించి.. విజయవాడ నుంచి బాపట్ల జిల్లా జే.పంగులూరు మండలం ముప్పవరం వరకు 113 కి.మీ జాతీయ రహదారులతో ఈ గ్రీన్‌బుఫీల్డ్ హైవేను కనెక్ట్ చేయనున్నారు. అలాగే బెంగళూరు నుంచి ఉమ్మడి అనంతపురం జిల్లా కొడికొండ వరకు ఉన్న 73 కి.మీ కూడా జాతీయ రహదారులతో అనుసంధానం చేస్తారు. మొత్తం 529 కిలో మీటర్ల దూరం మార్గంలో ఇప్పటికే రెండు వైపులా ఉన్న రెండు నేషనల్ హైవేల 186 కి.మీ. మినహా మరో 343 కిలోమీటర్లు పనులు చేపట్టాల్సి ఉంది.బెంగళూరు-కడప-విజయవాడ గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవేను 14 భాగాలుగా చేశారు. బాపట్ల జిల్లా జే.పంగులూరు మండలం ముప్పవరం నుంచి తాళ్లూరు మండలం తూర్పు గంగవరం వరకు నిర్మాణ పనులు వేగంగా సాగుతున్నాయి. బాపట్ల జిల్లాలో 10 కిలోమీటర్లు, ప్రకాశం జిల్లాలో 18.5 కిలోమీటర్లు ఈ పనులు జరుగుతున్నాయి. ఈ హైవే పొడవునా ఎక్కడా కట్టడాలు దెబ్బతినకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. అలాగే ఈ గ్రీన్‌ఫీల్డ్ హైవేకు సంబంధించి భూములు కోల్పోయిన వారికి పరిహారం కూడా చెల్లించారు. ఈ హైవే వెంట ఉన్న ప్రతి ఊరికి బ్రిడ్జి ఏర్పాటు చేస్తున్నారు. అలాగే గుండ్లకమ్మ నదిపై బాపట్ల జిల్లా అద్దంకి మండలం వేలమూరిపాడు-మణికేశ్వరం మధ్యలో 360 మీటర్ల పొడవున భారీ బ్రిడ్జి నిర్మాణం జరుగుతోంది. ఈ గ్రీన్‌ఫీల్డ్ హైవే నిర్మాణం పూర్తయితే అమరావతి నుంచి బెంగళూరు త్వరగా వెళ్లొచ్చు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అమరావతి నుంచి హైదరాబాద్, బెంగళూరు, చెన్నై వంటి నగరాలకు కనెక్టివిటీని పెంచేందుకు సిద్ధమైంది.. ఈ మేరకు హైవే ప్రాజెక్టు పనులు వేగవంతం చేసింది.

# ఏపీలో మరో కొత్త జిల్లా ఏర్పాటు.. ఆ ఐదు నియోజకవర్గాలతో జిల్లా, మంత్రుల కీలక ప్రకటన

అమరావతి :ఆంధ్రప్రదేశ్‌లో మరోసారి కొత్త జిల్లాల ఏర్పాటు అంశం తెరపైకి వచ్చింది.. ఎన్నికల సమయంలో కొత్త జిల్లాల అంశంపై కూటమి హామీ ఇచ్చింది. కొన్ని జిల్లాల్లో మార్పులతో పాటుగా.. కొత్త జిల్లాల ఏర్పాటు డిమాండ్ వినిపించింది. తాజాగా కొత్త జిల్లా ఏర్పాటుపై ఏపీ మంత్రులు గొట్టిపాటి రవి, డోలా బాలవీరాంజనేయ స్వామిలు కీలక వ్యాఖ్యలు చేశారు. ఐదు నియోజకవర్గాలు కలిపి జిల్లాగా ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం సుముఖంగా ఉందన్నారు.ఆంధ్రప్రదేశ్‌లో మరోసారి కొత్త జిల్లాల అంశం తెరపైకి వచ్చింది. రాష్ట్రంలో గతంల 13 జిల్లాలు ఉంటే.. ఆ సంఖ్యను 26 జిల్లాలకు పెంచిన సంగతి తెలిసిందే. అయితే జిల్లాల విభజన తర్వాత కూడా మరికొన్ని కొత్త జిల్లాల ఏర్పాటు అంశం తెరపైకి వచ్చింది. ప్రధానంగా ప్రకాశం జిల్లాలో మార్కపురంను ప్రత్యేక జిల్లాను చేయాలని డిమాండ్ వినిపించింది. ఎన్నికల సమయంలో కూటమి మార్కాపురంను కొత్త జిల్లాగా చేస్తామని హామీ ఇచ్చింది.. స్వయంగా చంద్రబాబు ఎన్నికల ప్రచారంలో ప్రకటన చేశారు. అయితే మరోసారి మార్కాపురం కొత్త జిల్లా అంశం తెరపైకి వచ్చింది. ఈ మేరకు మంత్రులు డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి, గొట్టిపాటి రవికుమార్ కీలక వ్యాఖ్యలు చేశారు.మార్కాపురంలో వైఎస్సార్‌సీపీ నుంచి టీడీపీలో భారీగా చేరికలు జరిగాయి. మార్కాపురం వ్యవసాయ మార్కెట్ యార్డు మాజీ ఛైర్మన్ గుంటక సుబ్బారెడ్డి, మున్సిపల్ మాజీ వైస్ ఛైర్మన్ షేక్షావలి, మున్సిపల్ కౌన్సిలర్లు, సుమారు రెండు వేల మంది నేతలు, కార్యకర్తలు వైఎస్సార్‌సీపీకి రాజీనామా చేసి టీడీపీలో చేరారు. మార్కాపురంలో ఏర్పాటు చేసిన సభకు మంత్రులు హాజరై కీలక వ్యాఖ్యలు చేశారు. చంద్రబాబు పాలన, సంక్షేమ పథకాలతో ఇతర పార్టీల నుంచి టీడీపీలోకి చేరికలు కొనసాగుతున్నాయన్నారు మంత్రులు. ప్రకాశం జిల్లాకు జీవనాడి పూలసుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టును సత్వరమే వేగంగా పూర్తి చేస్తామన్నారు మంత్రులు.. అంతేకాదు మార్కాపురాన్ని ప్రత్యేక జిల్లాగా ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం సుముఖంగా ఉందని..ఈ మేరకు చర్యలు తీసుకుంటు ందన్నారు.కందుకూరు, అద్దంకి నియోజకవర్గాలను ప్రకాశం జిల్లాలో కలపడంతో పాటుగా.. మార్కాపురం పశ్చిమ ప్రాంతంలోని ఐదు నియోజకవర్గాలతో ప్రత్యేక జిల్లా ఏర్పాటు చేసేలా ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి ఇప్పటికే తీసుకెళ్లినట్లు మంత్రులు స్వామి, రవిలు తెలిపారు. ప్రభుత్వం భారీగా ఉద్యోగాల భర్తీకి జాబ్ క్యాలెండర్ విడుదల చేయనుందని.. నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు, ఉపాధి కల్పించడం ప్రభుత్వ లక్ష్యమన్నారు. రాష్ట్రంలోని 1,200 గిరిజన గూడేలను విద్యుత్తు సౌకర్యం కల్పించామని..పులివెందుల ఎమ్మెల్యే వైఎస్ జగన్ చేసే తప్పుడు ప్రచారాన్ని ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరన్నారు మంత్రులు. మొత్తం మీద కొత్త జిల్లా ఏర్పాటుపై మంత్రులు చేసిన వ్యాఖ్యలు ఆసక్తికరంగా మారాయి.

# మాజీ మంత్రి అంబటి రాంబాబుకు షాక్.. సత్తెనపల్లికి కొత్త వైసీపీ ఇంఛార్జ్, ఎవరీ భార్గవరెడ్డి!



అమరావతి : వైఎస్సార్‌సీపీ మరో కీలక నిర్ణయం తీసుకుంది. పల్నాడు జిల్లా సత్తెనపల్లి అసెంబ్లీ నియోజకవర్గ సమన్వయకర్తగా గజ్జల సుధీర్ భార్గవ్ రెడ్డిని నియమించారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ఈ మేరకు పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి ఓ ప్రకటన విడుదల చేశారు. మాజీ మంత్రి అంబటి రాంబాబు స్థానంలో గజ్జల సుధీర్ బార్గవరెడ్డికి బాధ్యతల్ని అప్పగించారు.ఏపీలో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీకి ఘోర పరాజయం ఎదురైంది. ఆ పార్టీ కేవలం 11 సీట్లకు పరిమితమైంది.. ఎన్నికల ఫలితాల తర్వాత వైఎస్సార్‌సీపీ నుంచి ముఖ్య నేతలు ఒక్కొక్కరుగా బయటకు వెళ్లిపోయారు. ఇలాంటి సమయంలో పార్టీ అధినేత వైఎస్ జగన్ పార్టీలో ప్రక్షాళన మొదలుపెట్టారు. పార్టీలో మార్పులు చేర్పులు చేశారు.. పార్టీ అన్ని అనుబంధ విభాగాలకు అధ్యక్షుల్ని, జిల్లాల్లో అధ్యక్షుల్ని, నియోజకవర్గాల్లో ఇంఛార్జ్‌లను మార్చేశారు. తాజాగా మరో కీలక నిర్ణయం తీసుకున్నారు.. మాజీ మంత్రి అంబటి రాంబాబుకు ట్విస్ట్ ఇస్తూ సత్తెనపల్లికి కొత్త ఇంఛార్జ్‌ను నియమించారు.సత్తెనపల్లి అసెంబ్లీ నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ సమన్వయకర్తగా డాక్టర్ గజ్జల సుధీర్ భార్గవరెడ్డిని నియమించారు. వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు ఈ నియామకం చేసినట్లు పార్టీ కేంద్ర కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది. సత్తెనపల్లి నియోజకవర్గంలో వైఎస్సార్‌సీపీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు డాక్టర్ గజ్జల సుధీర్ భార్గవరెడ్డి. పార్టీ నేతలు, కార్యకర్తలందరినీ సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగుతానన్నారు. మాజీ మంత్రి అంబటి రాంబాబును పక్కనపెట్టి సుధీర్ భార్గవరెడ్డికి బాధ్యతలు అప్పగించడం ఆసక్తికరంగా మారింది.వైఎస్ జగన్ అంబటి రాంబాబును గుంటూరు జిల్లా వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడిగా నియమించారు. ఈ క్రమంలోనే సత్తెనపల్లి నియోజకవర్గంలో మార్పులు చేసినట్లు తెలుస్తోంది.. అంబటికి జిల్లా బాధ్యతల్ని అప్పగించి, సుధీర్ రెడ్డిని సత్తెనపల్లి తీసుకొచ్చినట్లు చర్చ జరుగుతోంది. అయితే సత్తెనపల్లి వైఎస్సార్‌సీపీ ఇంఛార్జ్‌గా మంగళగిరి మాజీ ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణరెడ్డిని నియమిస్తారని టాక్ వినిపించింది. కానీ ఉన్నట్టుండి సుధీర్ రెడ్డి పేరు తెరపైకి వచ్చింది.. ఆయన్ను ఇంఛార్జ్‌గా నియమించారు .భార్గవరెడ్డి కుటుంబానిది పల్నాడు జిల్లా సత్తెనపల్లి నియోజకవర్గంలోని నకరికల్లు మండలం కాగా.. ప్రస్తుతం నరసరావుపేటలో ఉంటున్నారు. నరసరావుపేటలో గజ్జల సుధీర్ భార్గవరెడ్డి ప్రముఖ ఆర్థోపెడిక్ డాక్టర్. సుధీర్ రెడ్డి తండ్రి డాక్టర్ గజ్జల బ్రహ్మారెడ్డి వైఎస్సార్‌సీపీ సత్తెనపల్లి నియోజకవర్గ ఎన్నికల పరిశీలకునిగా పనిచేశారు. అంతేకాదు గజ్జల బ్రహ్మారెడ్డి గతంలో నరసరావుపేట టికెట్ ఆశించారు.. కానీ కుదరలేదు. అయితే నరసరావుపేట బాధ్యతలు అప్పగిస్తారని భావించారట.. కానీ సత్తెనపల్లికి సుధీర్ భార్గవరెడ్డిని పంపించారు. ఆయనకు ఎలాంటి రాజకీయ అనుభవం లేదు.. మరి కీలకమైన సత్తెనపల్లి నియోజకవర్గంలో యువ డాక్టర్ ఏ మేరకు ప్రభావం చూపిస్తారో చూడాలి.వైఎస్ జగన్ కొద్దిరోజులుగా జిల్లాల వారీగా సమీక్షలు నిర్వహిస్తున్నారు. పార్టీ ఇంఛార్జ్‌లు, ముఖ్య నేతల్ని పిలిపించి పార్టీ పరిస్థితి, బలోపేతంపై చర్చిస్తున్నారు. ఈ క్రమంలో అవసరమైన మార్పులు చేస్తున్నారు.. త్వరలో మరికొన్ని మార్పులు, చేర్పులు ఉంటాయనే చర్చ కూడా నడుస్తోంది. కొన్ని నియోజకవర్గాలకు ఇంఛార్జ్‌లను మార్పులు చేసే అవకాశం ఉందనే చర్చ కూడా జరుగుతోంది.

# తిరుమలకు వెళ్లే భక్తులకు బిగ్ అలర్ట్.. 10 రోజులు ఆ టికెట్లు రద్దు, టీటీడీ కీలక ప్రకటన



అమరావతి : తిరుమలలో శ్రీవారి వైకుంఠ ద్వార దర్శనాలు ప్రారంభమయ్యాయి. ఇవాళ వేకువజా మున 4.30 గంటలకు వైకుంఠ ద్వారదర్శనాలకు అనుమతిస్తున్నారు. అయితే ఈ క్రమంలో టీటీడీ కీలక నిర్ణయం తీసుకుంది. 10 రోజుల పాటూ అలిపిరిలో శ్రీ శ్రీనివాస దివ్యానుగ్రహ విశేష హోమం ఆఫ్ లైన్ టికెట్లను రద్దు చేసింది. ఈ మేరకు భక్తులు ఈ విషయాన్ని గమనించాలని టీటీడీ భక్తులకు సూచించింది.తిరుమల శ్రీవారి వైకుంఠ ద్వార దర్శనాల కారణంగా టీటీడీ కీలక నిర్ణయం తీసుకుంది. వైకుంఠ ఏకాదశి సందర్భంగా జనవరి 10 నుంచి జనవరి 19 వరకు అలిపిరిలో శ్రీ శ్రీనివాస దివ్యానుగ్రహ విశేష హోమం ఆఫ్ లైన్ టికెట్లను రద్దు చేస్తూ టీటీడీ నిర్ణయం తీసుకుంది. భక్తుల సౌకర్యార్థం తీసుకున్న నిర్ణయానికి సహకరించాలని టీటీడీ విజ్ఞప్తి చేసింది. హిందూ సనాతన ధర్మప్రచారంలో భాగంగా అలిపిరిలోని సప్త గోప్రదక్షిణ మందిరంలో 2023 నవంబరులో శ్రీ శ్రీనివాస దివ్యానుగ్రహ విశేషహోమం ప్రారంభమైంది. ఈ హోమం కోసం ఆన్‌లైన్ టికెట్లను విడుదల చేస్తోంది. టికెట్ ధర రూ.1000 కాగా.. ఒక టికెట్‌పై ఇద్దరిని అనుమతిస్తారు.

**టీటీడీకి ఉద్యోగులే బ్రాండ్ అంబాసిడర్‌లు**

టీటీడీకి ఉద్యోగులే బ్రాండ్ అంబా సిడర్ లని టిటిడి ఈవో జే శ్యామల రావు అభివర్ణించారు. వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఉద్యోగులు మరింత బాధ్యతాయు తంగా విధులు నిర్వర్తించాలని సూచి ంచారు.. ఉద్యోగుల సమావేశంలో పలు సూచనలు చేశారు. టీటీడీలో సమిష్టిగా పనిచేసే పటిష్టమైన యంత్రాంగం ఉందన్నారు. ఇటీవల తిరుమల శ్రీవారి బ్రహ్మోత్సవాలు, తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి వార్షిక బ్రహ్మోత్సవాలను వైభవంగా విజయవంతం చేశారన్నారు. వైకుంఠ ఏకాదశి సందర్భంగా భక్తులకు వైకుంఠ ద్వార దర్శనం కల్పించేందుకు మరింతగా మన్ననలు పొందేలా పనిచేయాలన్నారు.వాట్సాప్ లో అన్ని ముఖ్యమైన అంశాలను సిబ్బంది మొబైల్‌లకు పంపుతారని, తద్వారా భక్తులకు సరైన పద్ధతిలో మార్గనిర్దేశం చేయాలని సూచించారు. ఈ ఏడాది భక్తుల కోసం మరింత మెరుగ్గా అన్నప్రసాదం మెనూని పంపిణీ చేస్తామన్నారు. దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి, విదేశాల నుంచి వస్తున్నారని, వారి సాంప్రదాయాలకు అనుగుణంగా సేవలు అందించడం ప్రతిరోజూ సవాల్ తో కూడిన అంశమన్నారు. గరుడ సేవ మరియు వైకుంఠ ఏకాదశి రోజులు చాలా సున్నితమైనవని, ఈ ప్రధాన రోజుల్లో భక్తులతో మమేకం కావడానికి మరింత ఓర్పు, నైపుణ్యంతో కూడిన కార్యాచరణ అవసరమ న్నారు.ప్రపంచ ప్రఖ్యాత సంస్థ అయిన టీటీడీ సంస్థలో ప్రాతినిధ్యం వహిస్తున్నందున ఉద్యోగులు కొన్ని నిర్దేశిత మార్గదర్శకాలను పాటించాలని సూచించారు. సంప్రదాయ దుస్తులు ధరించాలని, మర్యాదపూర్వకంగా మాట్లాడాలని, యాత్రికులకు పార్కింగ్ స్థలాలు, వేచియుండే పాయింట్లలో సరైన పద్ధతిలో మార్గనిర్దేశం చేయాలన్నారు. ముందుగా వైకుంఠ ఏకాదశికి భక్తుల కోసం టిటిడి చేస్తున్న అన్ని ఏర్పాట్లను డిప్యుటేషన్ వచ్చే సిబ్బంది తెలుసుకోవాలని సూచించారు.

**తిరుమలలో డంపింగ్ యార్డును పరిశీలించిన టీటీడీ ఛైర్మన్**

తిరుమలలోని కాకులమాను దిబ్బ వద్ద ఉన్న డంపింగ్ యార్డును టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు, భారత ప్రభుత్వ సైంటిఫిక్ సలహాదారు, డిఆర్‌డివో మాజీ ఛైర్మన్ డా.జి.సతీష్‌రెడ్డితో కలిసి పరిశీలించారు. తిరుమలలో లక్షల మెట్రిక్ టన్నుల చెత్త పేరుకుపోయిందన్నారు టీటీడీ ఛైర్మన్. ఇది తిరుమల పరిసర ప్రాంతాలతో పాటు ప్రజలకు ప్రమాదకరమని అన్నారు. ప్రతిరోజూ దాదాపు 50-60 టన్నుల వ్యర్థాలు ఇక్కడ ప్రోగుఅవుతున్నాయన్నారు. కాబట్టి వ్యర్థాలను తక్షణ క్లియరెన్స్ చేసేందుకు చర్యలు చేపట్టామన్నారు. ఈ సమస్యకు శాశ్వత మరియు తక్షణ పరిష్కారం చూపాలని శ్రీ సతీష్ రెడ్డిని కోరామన్నారు. త్వరలో సమగ్ర నివేదిక అందిస్తారన్నారు.తిరుమలలో ఏళ్ల తరబడి పేరుకుపోయిన డంప్‌ంగ్ యార్డును క్లియర్ చేయాలనే ఆలోచన టీటీడీ ఛైర్మన్ కు రావడంపై అభినందించారు సతీష్‌రెడ్డి. ఈ వ్యర్థాలను ఎలా వేరు చేయాలో పరిశీలించేందుకు త్వరలో సాంకేతిక నిపుణుల బృందం తిరుమలలో సందర్శిస్తారని తెలిపారు. వ్యర్థాలలో కొంత భాగాన్ని కర్మాగారాలకు, మరికొంత భాగాన్ని ఎరువుగా ఉపయోగించవచ్చని సూచించారు. ముందుగా వ్యర్థాల నమూనాలను ల్యాబ్ టెస్టింగ్ కు పంపుతామన్నారు. ల్యాబ్ నివేదిక వచ్చాక ఈ సమస్యకు నిర్దిష్ట పరిష్కార మార్గాన్ని నివేదిక రూపంలో అందిస్తామన్నారు.

# కోడి పందేలకు కోర్టు చిక్కులు..హైకోర్టు ఉత్తర్వుల్లో ఏముంది



అమరావతి : సంక్రాంతి పండుగ వేళ.. ఈసారి ఎట్టి పరిస్థితుల్లోనూ కోడి పందేలు జరగకుండా చూడాలని ఉన్నత న్యాయస్థానం ఉత్తర్వులు ఇచ్చిన నేపథ్యంలో అధికారుల సైతం అందుకు తగ్గట్టుగా చర్యలు చేపడుతున్నారు. రాష్ట్రంలో సంక్రాంతి సంబరాల పేరిట కోడి పందేలు, జంతు హింస జరగకుండా చూడాలని పోలీసులను హైకోర్టు ఆదేశించింది. ఈ మేరకు న్యాయమూర్తి జస్టిస్ బీవీఎల్ఎన్ చక్రవర్తి మధ్యంతర ఉత్తర్వులిచ్చారు. ఈ క్రమంలోనే ఏలూరు జిల్లా కలెక్టర్ జిల్లా వేట్రీ సెల్వి అధికారులు ఆదేశించారు. సంక్రాంతి సంబరాల పేరిట జంతుహింస జరుగకుండా నియంత్రణ చర్యలు చేపట్టాలని హైకోర్టు ఉత్తర్వులు మేరకు జిల్లాలో రెవిన్యూ, పోలీస్ యంత్రాంగం, స్వచ్ఛంధ సంస్థల ప్రతినిధులతో కూడిన జాయింట్ యాక్షన్ కమిటీలను నియమిస్తూ జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి ఉత్తర్వులు జారీచేశారు. సంక్రాంతి సంబరాల పేరిట కోడిపందేలు, జూదాలు జరుగకుండా చూసేందుకు జిల్లాలో అన్ని మండలాల్లో 28 సంయుక్త తనిఖీ బృందాలను ఏర్పాటు చేశారు. ఈ బృందాలు ఎప్పటికప్పుడు గట్టినిఘాతో తనిఖీలు ముమ్మరం చేయాలని కలెక్టర్ సూచించారు.ఈ కమిటీల్లో మండల తహశీల్దారు, ఎస్ హెచ్ఓ, ఎన్ జివో ప్రతినిధి, ఇద్దరు కానిస్టేబుల్స్, ఇద్దరు వీడియో గ్రాఫర్లతో కూడిన బృందాలను ఏర్పాటు చేశారు. కోడిపందేలు, బెట్టింగులు, జూదాలు లాంటి అసాంఘిక కార్యకలాపాల నియంత్రణకు ఈ కమిటీలు పనిచేస్తాయనీ అదే విధంగా ఈ సమన్వయ కమిటీలు ప్రజల్లో కోడిపందేలు నియంత్రణపై అవగాహన కల్పిస్తారనీ, కోడి పందేలతోపాటు పేకాట గుండాట లాంటి జూద క్రీడలను ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించరాదన్నారు. కోడిపందేలు నిషేదంపై గ్రామాల్లో టాం టాం వేయడం, మైక్ ప్రచారం, తదితర విస్తృత ప్రచారం చేయాలని ఉత్తర్వుల్లో కలెక్టర్ పేర్కొన్నారు. ఇదిలా ఉంటే జిల్లాలో కోడిపందాల నిర్వహణపై ఏలూరుకు చెందిన బలే నాగలక్ష్మి అనే మహిళ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దుగ్గిరాల్లో చింతమనేని కాకతీయ లీగ్ పేరుతో నిర్వహిస్తున్న కోడిపందాలను అడ్డుకోవాలని పిల్‌లో కోర్టును కోరారు నాగలక్ష్మి.. గతంలో కోడిపందాల నిరోధానికి ఇచ్చిన తీర్పుని అమలు చేయాలని, కోర్టు ఆదేశాలను అమలు చెయ్యాలేని పక్షంలో కోర్టు ధిక్కరణ కింద తాము మరోసారి కోర్టును ఆశ్రయిస్తామని పిటిషనర్ తెలిపారు. సంక్రాంతికి సాంప్రదాయాల ముసుగులో ప్రజాప్రతినిధులు జూదాలను ప్రోత్సహిస్తున్నరంటూ పిటిషన్లో నాగమణి పొందుపరిచారు. అదేవిధంగా హైకోర్టు ఇచ్చిన ఆదేశాలు అమలు చెయ్యాలని జిల్లా కలెక్టర్ నాగలక్ష్మికి వినతి పత్రం అందజేశారు. ఈ నేపథ్యంలో కోడిపందాలు జరుగుతాయా జరగవా అనే అనుమానాలు తలెత్తుతున్నాయి. అయితే మరోవైపు పందెం రాయుళ్లు ప్రతియేటా సాంప్ర దాయ కోడిపందాలు తప్పకుండా జరుగుతాయని చెబుతున్నారు.

రాయల్ జర్నలిజం
ద్విభాషా దినపత్రిక ROYAL JOURNALISM

# How India's healthcare sector is accelerating towards Viksit Bharat 2047

As India aims to achieve its ambitious goal of becoming a $35 trillion economy by 2047, the healthcare sector stands as the cornerstone of this transformation. With aspirations to increase the average life expectancy from 71 to over 85, India's vision of Viksit Bharat aligns closely with the sentiment of "Swasth Bharat, Viksit Bharat, and Niramaya Bharat." It considers a robust healthcare system not just as a necessity but as the foundation for a healthier, more productive nation.

A Visionary Healthcare System

As part of its vision, the government strives to establish a healthcare system capable of addressing the diverse needs of a population exceeding 1.4 billion.Not only are efforts underway to improve physician and hospital bed ratios, expand access to affordable healthcare, and ensure universal health insurance coverage but the inclusion of senior citizens over 70 years through the Ayushman Bharat Vay Vandana Card highlights the commitment to an inclusive healthcare approach. India's Viksit Bharat 2047 journey builds upon substantial achievements in the healthcare sector. Since independence, the nation has witnessed notable reductions in neonatal, infant, under-five, and maternal mortality rates, reflecting improved healthcare outcomes.Flagship initiatives such as Ayushman Bharat Health and Wellness Centres, the establishment of new AIIMS, and a growing network of medical colleges have bolstered healthcare delivery. Moreover, digital advancements through initiatives like CoWIN, the Ayushman Bharat Digital Mission, and e-Sanjeevani have revolutionized healthcare accessibility, particularly in rural areas.

Role of the Pharmaceutical Sector


India's pharmaceutical leadership has further solidified the country's position as a global healthcare contributor. As a leading producer of vaccines and generic medicines, the nation plays a pivotal role in ensuring global healthcare equity. Coupled with its steadily increasing medical tourism industry, India continues to attract



patients worldwide, offering advanced care at affordable costs.The private sector continues to play a crucial role in complementing public healthcare efforts. Innovation, R&D, and cost-effective healthcare models spearheaded by private players have extended quality healthcare to remote and underserved regions. Technological advancements, from AI and robotics to telemedicine and wearables, are shaping the future of healthcare delivery, making it more accessible.Roadmap of Viksit Bharat 2047: Looking ahead, the roadmap to Viksit Bharat 2047 includes priorities such as workforce development through the expansion of medical and nursing colleges, further integration of cutting-edge technologies, and an emphasis on preventive care, mental health, and holistic wellness. The transition from mass-produced to biotech-based personalized medicine, supported by advancements in CRISPR and nano-technology, is set to redefine pharmaceutical practices.India's healthcare system is also poised to transform its business models, shifting from predominantly out-of-pocket expenses to public and insurance-funded frameworks. This evolution will not only strengthen the healthcare sector but also ensure equity and affordability for all.As India strives toward its 2047 goals, public-private partnerships and an unwavering commitment to equitable healthcare are vital. India's healthcare providers remain dedicated to contributing to this transformative journey. By fostering innovation, enhancing accessibility, and ensuring quality care for all, the sector aims to play an integral role in building a healthier, stronger, and more prosperous India.

# What gaming regulation can learn from SEBI'S F&O regulations

India's gaming sector stands at a critical juncture. Thoughtful regulation can help it realise its immense potential while safeguarding consumersTwo seemingly disparate sectors—India's gaming industry and capital markets—are drawing significant attention in public policy discourse. Both sectors hold immense promise: gaming contributes to job creation, while capital markets foster capital formation. However, both also pose substantial challenges. Gaming can lead to habit formation and addiction, while the Futures and Options (F&O) segment of capital markets carries risks of speculative losses. Policymakers have tackled these challenges differently, with contrasting approaches in gaming and F&O regula-



tion.The Opportunities and Challenges: India is a global gaming hub, housing 40 per cent of the world's gamers—around 568 million players—and employing 15,000 developers. The sector's revenue is projected to grow from $3 billion in 2023 to $6 billion by 2028, potentially creating 250,000 new jobs over the next decade. With development costs in India nearly 50 per cent lower than the global average, gaming has the potential to generate significant export revenues.However, this growth depends on balanced regulation, particularly concerning gaming's habit-forming nature. Unfortunately, current proposals by the Ministry of Electronics and Information Technology (MeitY), the Advertising Standards Council of India (ASCI), and other stakeholders lean toward rigid, prescriptive measures, drawing inspiration from China's heavy-handed regulatory framework.Flaws in Current Gaming Regulation

1. Time and Age Restrictions Proposals to impose strict time limits and age restrictions on gaming apps are touted as innovative but raise significant concerns. Forcing intermediaries to monitor minors' activities infringes on privacy and contravenes the data minimisation principle of India's Digital Personal Data Protection Act (DPDPA). Such policies may inadvertently lead to surveillance overreach, compromising minors' online privacy.

Parents, who have a far greater vested interest in their children's wellbeing, are better positioned to manage their gaming habits. Handing this responsibility to unelected bureaucrats not only undermines parental discretion but also risks creating intrusive and overly broad policies.

# Trump 2.0: Challenges and opportunities for asean

With the return of Donald Trump to the US presidency, Southeast Asia braces for another era of unpredictability in American foreign policy. Southeast Asian nations, while expressing formal congratulations following Trump's victory, are now focusing on how his administration will impact their economies and strategic interests. As the region's governments gear up for a distinctly different governance style than the one under President Joe Biden, the potential for dramatic shifts in trade relations, diplomatic ties and regional stability is palpable. The ten members of the Association of Southeast Asian Nations (ASEAN)—spanning from Indonesia to Myanmar—are acutely aware that Southeast Asia may not be at the top of the new administration's priority list.Trump is a known figure for his transactional and often unpredictable style of diplomacy. ASEAN countries, while understanding the volatility that a Trump administration can bring, remain cautiously optimistic that his return might lead to a return to serious trade talks. Many regional leaders believe that Trump's preference for direct, bilateral negotiations could lead to more favourable deals for specific countries,



particularly those that are not bound by multilateral negotiations, like those seen under Biden's tenure. Yet, for many in Southeast Asia, the most pressing concern remains the US-China relationship. Since Trump's first term, ASEAN nations have had to balance their relationships with both China and the US, seeking to maintain economic growth and regional security without angering either side. The dynamic has changed considerably in the post-pandemic era, as China and ASEAN emerged as each other's largest trade partners. The direction of US-China relations will have profound consequences for Southeast Asia's economic stability and security.Under Trump, this relationship was tense, marked by the trade war and military posturing, and the nomination of hardline China critics, such as Marco Rubio for Secretary of State and Mike Waltz as National Security Advisor, signals that the US will continue to confront China head-on in ways that could disrupt regional dynamics. While many ASEAN leaders are concerned about the economic impact of a hard-line US-China policy, there is also hope that Trump's presidency could bring much-needed attention back to Southeast Asia's trade and strategic importance. This could be particularly appealing to resource-rich nations like Indonesia and the Philippines, which are in high demand for critical minerals used in electronics and green technologies. On the other hand, a significant worry for ASEAN countries is that they may become collateral damage in the US's efforts to reduce its trade deficit.Despite these uncertainties, ASEAN's primary goal will remain stability and balance. ASEAN countries will push for steady relationships with both global powers, aiming to shield themselves from the worst effects of US-China tensions while seeking to expand their own economic and diplomatic space. To avoid being left behind, India is watching the space closely, as it is well aware that Trump will target Delhi soon.Delhi is trying to rebuild bilateral relationships with several ASEAN groups of countries, even as it participates with full vigour on the multilateral platform. The chief guest for 2025 Republic Day would be the President of Indonesia, a key country in ASEAN. India's exports to the US could be hit due to Trump's overtures and it needs to find new markets for its products, while gently easing out domestic compliances and trade barriers. The region's future relationship with the US will depend not only on Trump's domestic agenda but also on how ASEAN and India navigate the delicate balance between American and Chinese influence in the years to come.

# The courage to tell untold stories on the celluloid

Despite the challenges, a new wave of filmmakers continues to illuminate untold stories, challenging entrenched narratives and bringing forgotten truths to lightRecently, Prime Minister Narendra Modi has praised the film The Sabarmati Report produced by Ekta Kapoor and her Balaji Motion Pictures. Before this also PM has been praised films - The Kashmir Files and The Kerala Story. It took almost seventy years after the independence of India, for a few courageous filmmakers like Vivek Agnihori to make Buddha in a Traffic Jam, The Tashkent Files, The Kashmir Files, and Vaccine War; Sanjay Puran Singh make 72 Hoorain and Sudipto Sen to make The Kerala Story and Bastar: The Naxal Story both produced by Vipul Shah. Fortunately, most of these films have been celebrated among the audiences overwhelmingly. The group of pseudo-secular, those who still control the fake narratives to spread one-sided, false propaganda throughout the world, have also been super active in dismissing these films. But not all filmmakers are lucky enough; forget about PM's praise to release their films, get proper distribution channels or theatres, or the cooperation from the local authorities, governments and positive reviews by film critics. It is almost swimming against the tide. After the success of those films, some independent filmmakers got the courage to tell the true stories, incidents which were unfortunately never been part of our history syllabus. The incidents were not discussed, or debated much by the elite of the society or the so-called liberal, secular, intellectual groups. Very few filmmakers dare to make films on those subjects, because, in most cases, the victims are the majority Hindu community while the oppressors are from other communities. Since the last many years there has been a tendency among the liberals, that whenever the Hindus are the victim, the stories have been buried with all extra efforts so that the so-called peace should be maintained in society.Even if there has been immense loss of human lives, property, rape of women, and permanent displacement from the homeland, nothing is much more important than the pseudo ideology of keeping peace in the society to just appease the particular community.That is why so far whatever films have been made on the partition of India very few films portrayed the true stories. Most of the films are sugar-coated to portray that the victims belong to both communities and it was a loss for everyone. No doubt the partition of India was a great loss for all the communities but why do we feel ashamed to point out the faults and the responsible people? Neither our history books nor the literature or cinema have been ever so brave as to tell the actual stories of our society.Filmmaker M K Shivaaksh made the film Accident or Conspiracy: Godhra which is based on the infamous case of Godhra in Gujarat, where fifty-six Ram devotees were burnt alive in a train coach of the Sabarmati Express by one particular community. Again the film became the victim of the ecosystem and got a very limited release so the film can't be seen by many people in the country. While The Sabarmati Report not only got praise from the PM but also Yogi Adityanath, Pushkar Singh Dhami and Naib Singh Saini took time to watch the film along with the crew and casts and made the film tax-free in their respective states UP, Uttarakhand and Haryana because of Ekta Kapoor - Smriti Irani connection. But Shivaaksh was not that lucky at all.He had planned to release his film Accident or Conspiracy: Godhra in February but the censor board delayed the process for seven months. They have asked for literally all the evidence and the makers have provided all the related evidence based on the Nanavati - Mehta Commission Report, Court Verdicts, eyewitness records as well as all the supporting documents.To study the material the censor board took seven months and even after that they gave the certificate where they chopped about fifty per cent of the content, informed Shivaaksh. Unfortunately, some renowned actors also took advantage of the situation from these novice young independent filmmakers to bully them, those who have good connections with the government agencies as well as some strong political backing. Initially, they talk big to bag the role and comparatively good remuneration, but after the film is completed, instead of helping the film for smooth sailing, they even discourage the other co-actors from not promoting their film just pretending to be secular. Forget to help with the censor process, they don't even come forward to promote the film, nor even post on social media.Pushpendra Singh director of Ajmer 92, Kamal Chandra director of Humare Baraah and Shivaaksh, all of them have the same terrible experiences with some of their actors. Akashaditya Lama's Bengal 1947 described the hardships faced by the displaced Hindu refugees from the then East Pakistan now Bangladesh to the completely unknown, unfamiliar terrine of present days Chhatisgarh.A few political leaders' high ambitions divided the country into three different territories and created devastating for the crores of innocent people in the country. The film was released in very limited theatres. Akashaditya said that when he made the film in Chhatisgarh, the then Congress government helped him a lot without imposing many terms and conditions, then Chief Minister Bhupesh Baghel, told him only not to show Pundit Nehru in a bad light.Even a cabinet minister came to receive the shooting team at the airport, and arranged the full-proof security for the entire team, with overwhelming hospitality. By the time the film got ready to release BJP government came to power in Chhatisgarh, but unfortunately, the film never got any special attention or tax rebate from the local government. However, the films have been screened at various film festivals.In the same manner, another film The Diary of West Bengal directed by Sanoj Mishra has suffered massively at the hands of the government and political elements of West Bengal.Finally, the film was released, which too a very limited release by the order of the court. All of these films are not only talking of the great human rights violations by one particular religious community towards the majority Hindu community but also these films are unbiased, true documentation of time a political era as well as the impact on society. Unfortunately, none of these films got any recognition, big awards or even tax rebates from the government. In this situation, a special section "The untold stories" could have been curated in the just concluded International Film Festival of India (IFFI) which would have been very much appropriate to showcase the film to the larger audiences, as well as the screening at IFFI would have certainly boosted the morale of


# Navigating Trump redux: India's tightrope

While Trump's focus on countering China could strengthen Indo-US strategic ties, his erratic temperament and divisive policies present challengesIn India, there is a mix of excitement, tentativeness, and even concern, with the second coming of Donald Trump as the President of the United States. While Trump's excitable temperament is well known, he ought to be served better with hindsight of experience. But he may not. While India will remain resolutely relevant and critical in his foreign policy calculus, the handling of certain issues could test Indian reaction and patience. His inevitable fixation with managing China will necessitate nurturing the strategic 'pivot' of India as a counterbalance, Delhi's deep-rooted equations with countries like Russia or Iran, could earn his ire and vitriol.A lot will depend on 'Team Trump' who will aid and assist Trump as he attempts the shape his poll promises of MAGA i.e., Make America Great Again! However, unlike the first term when he did inherit and heed reputation and professionalism as the criteria for key jobs in the Trump administration (though subsequently, he developed a penchant for 'revolving door' ousters of many), this time the criteria only seem to be 'loyalty' to Trump, personally.There is a disconcerting and contradictory logic to many recent appointments that begs the question if it indeed will be 'business as usual' – something Delhi had got used to, irrespective of the dispensation in Washington DC. Sadly, that vital presence of 'adults in the room' from the first Trump administration who were able to navigate and manage Trump out



of his outlandish and fickle ideas, will not be present anymore. If anything, in a room filled with 'loyalists' (read, obsequious staff), chances that someone will play the 'adult in the room' anymore, will be starkly lesser than before, as there could be competitive grovelling to valourise Trump's ideas, whatever be the portent.How will Trump's purported 'non-interventionist' preferences sit with Sino-wary countries like India, Japan or Australia (the other three from QUAD framework) that are in the direct line of Chinese belligerence and expansionism?Will Trump's 'non-interventionist' instinct embolden Beijing to finally bite the bullet on Taiwan and storm the same, knowing that beyond mouthing platitudes, Washington DC will not intervene militarily? The picture emerging out of a beleaguered (and potentially isolated) Ukraine does not seem reassuring from a security angle, as the possibility of America pushing its 'allies' under the bus, seems very plausible. Even disconcerting memories of the Summer of 2020 when the Chinese aggression pushed through Indian frontiers, with a seemingly disinterested Trump offering to 'negotiate a deal' instead of adopting a more assertive stance, are still raw.Indeed, the Americans had expedited the exports of weaponry to Delhi, but all that made imminent commercial sense to the die-hard businessman in Trump. Just how ramrod and unfailing will the Trump support be in meeting any such exigency in the future, is worth considering. Even in bilateral relations, there is a fresh bunch of unrestrained radicals who make up the Trump redux cabinet.They may or may not play by the traditional rulebook of diplomacy and could make comments that are unpalatable to Indian sensibilities. Delhi will be under immense pressure to moderate the bilateral engagement and conversations, as the Indian democracy has its dynamics and imagined perceptions that will disallow unruly comments, even if they were to come from the USA.Adding to the complexity is the contradiction that many amongst this new Trump cabinet are trigger-happy interventionists (e.g., Secretary of State Marco Rubio, Elise Stefanik the Ambassador to UN etc.,) a la neoconservatives whom Trump rubbish repeatedly – how this contradiction will manifest will be interesting. Even on non-security issues like immigration, trade terms, or commitment towards the environmental issues, could be a very rocky ride for Delhi.India has made ambitious commitments towards the global environmental cause, whereas Trump's rhetoric has cockily been, "We're going to drill, baby, drill," and confirmed that, "I will terminate the green new scam". While India isn't on top of its target list on immigrant issues, it will only be a matter of time before the bogey "stealing your jobs" impacts India. Trump will be a mega populist who will dance to the 'redneck' wish list and this will impact relations with the world's largest democracy, a lot more gravely than other countries.Trump has demonstrated a terrifying ability to shed responsibilities towards his allies (sovereign, coalition, and even personal) and also his moral responsibility by readily abandoning its vital geostrategic stakes (remember Afghanistan, and now Syria) with a thoughtless shrug of the shoulder and "not my problem" approach. This tests the will to invest in a transactional relationship like the one offered by Trump, as no support can be construed for sure.Owing to his polarising politics of identity and blind support for the likes of Benjamin Netanyahu, the narrative emanating from the White House could jeopardise and harm the societal fabric of a diverse country like India that needs to maintain an inclusive outlook. America itself is in for a tumultuous time with the President-designate having promised to close the border with Mexico and launch the largest deportation exercise in US history within hours (not days) of taking over. While Donald Trump's rhetoric is usually more bark than bite, India may find it difficult to accommodate his provocative talk and temperament, beyond a point.







# ధోనీ శిష్యుడి ధనాధన్ ఇన్నింగ్స్ - ఒకే ఓవర్ లో 7 ఫోర్లు



తమిళనాడు ఓపెనర్, చెన్నై సూపర్ కింగ్స్ మాజీ బ్యాటర్ నారాయణ్ జగదీశన్ మరోసారి వార్తల్లో నిలిచాడు. ప్రస్తుతం జరుగుతోన్న విజయ్ హజారే ట్రోఫీలో తన అద్భుతమైన ప్రదర్శనతో క్రికెట్ అభిమానులను ఆకట్టుకున్నాడు. రాజస్థాన్ తో జరిగిన మ్యాచ్ లో జగదీశన్ ఒకే ఓవర్ లో వరుసగా 6 ఫోర్లు బాది అందర్నీ ఆశ్చర్యపరిచాడు.బరోడా వేదికగా ఈ ప్రీ క్వార్టర్ ఫైనల్ మ్యాచ్ జరిగింది. ఈ పోరులో తొలి ఇన్నింగ్స్ లో రాజస్థాన్ 267 పరుగులు చేసింది. అనంతరం 268 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన తమిళనాడు జట్టులో జగదీశన్ స్టన్నింగ్ పెర్ ఫార్మెన్స్ చేశాడు. రాజస్థాన్ పేసర్ అమన్ సింగ్ షెకావత్ వేసిన రెండో ఓవర్ లో 29 పరుగులు చేశాడు. ఈ ఓవర్ లో తొలి బంతి వైడ్ వేయగా అది బౌండరీ వెళ్లింది. అలా వైడ్ డెలివరీ బౌండరీతో మొదలైన ఈ ఓవర్ లో జగదీశన్ ఆధిపత్యం ప్రదర్శిస్తూ వరుసగా ఆరు ఫోర్లు బాదేశాడు. ఈ క్రమంలోనే కేవలం 33 బంతుల్లో 9 ఫోర్ల సాయంతో హాఫ్ సెంచరీ మార్క్ ను కూడా టచ్ చేశాడు. మొత్తంగా 52 బంతుల్లో 10 బౌండరీల సాయంతో 65 పరుగులు చేశాడు. ప్రస్తుతం దీనికి సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతున్నాయి.కాగా, తమిళనాడు వికెట్‌కీపర్, ఓపెనర్ అయిన జగదీశన్ 2018 నుంచి 2022 వరకు ధోనీ గైడెన్స్ లో చెన్నై సూపర్ కింగ్స్‌కు ప్రాతినిధ్యం వహించాడు. లిస్ట్-ఏ క్రికెట్‌లో అత్యధిక వ్యక్తిగత స్కోర్ (277) చేసిన రికార్డు ను తన పేరిట రాసుకున్నాడు జగదీశన్. ఇతడిని 2023 ఐపీఎల్ ఆక్షన్ లో కోల్ కతా నైట్ రైడర్స్ జట్టు రూ. 90 లక్షలకు దక్కించుకుంది. ఇక 2024, 2025 సీజన్ లో జగదీశన్‌ను కొనుగోలు చేసేందుకు ఏ ఫ్రాంచైజీ కూడా ఆసక్తి చూపలేదు. మొత్తంగా ఐపీఎల్‌లో 13 మ్యాచ్‌లు ఆడిన జగదీశన్ 110.20 స్ట్రైక్ రేట్ తో 162 పరుగులు ఇక తాజాగా జరిగిన మ్యాచ్ విషయానికొస్తే, మొదట బ్యాటింగ్ కు దిగిన రాజస్థాన్ 47.3 ఓవర్లలో 267 పరుగులకు ఆలౌట్ అయింది. మిస్టరీ స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి ఐదు వికెట్లు పడగొట్టి రాజస్థాన్‌ను గట్టిగా అడ్డుకున్నాడు. రాజస్థాన్ ఇన్నింగ్స్‌లో ఓపెనర్ అభిజీత్ తోమర్ (125 బంతుల్లో 111 బీ 12 ఫోర్లు, 4 సిక్సర్లు) శతకంతో, సారథి మహిపాల్ లోమ్రార్ (49 బంతుల్లో 60బీ 3 ఫోర్లు, 4 సిక్సర్లు) హాఫ్ సెంచరీతో మెరిశారు.

# 2036 ఒలింపిక్స్ భారత్‌లో- హైదరాబాద్ ఆతిథ్యం..!

మరో సారి ప్రపంచ స్థాయి క్రీడా సమరానికి భారత్ వేదిక కావాలని కోరుకుంటోంది. 2010 లో కామన్ వెల్త్ గేమ్స్ నిర్వహించిన భారత్.. ఇప్పుడు 2036 ఒలింపిక్స్ నిర్వహణ కోసం పోటీలోకి దిగింది. ఈ విషయం పైన ఇప్పటికే అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీకి ఓ లేఖను సమర్పించింది. అహ్మదాబాద్ కేంద్రంగా ఒలింపిక్స్ నిర్వహించాలని కేంద్రం భావిస్తోంది. భారత్ కు ఒలింపిక్స్ బిడ్ దక్కితే దేశంలోని ప్రముఖ నగరాల్లో ఈవెంట్స్ నిర్వహణకు కసరత్తు చేస్తోంది. అందులో తెలుగు రాష్ట్రాలకు అవకాశం దక్కనుంది.కేంద్ర ప్రభుత్వం 2036 ఒలింపిక్స్ అతిథ్యం కోసం ప్రయత్నాలు ముమ్మరం చేసింది. ఇందు కోసం భారత్ తో పాటు దక్షిణ కొరియా, మెక్సికో, ఇండోనేసియా, తుర్కియే, పోలెండ్, ఈజిప్ట్, పోటీపడుతున్నాయి. 2028 ఒలింపిక్స్‌కు లాస్‌ఏంజి లెస్, ఆ తర్వాత 2032 ఒలింపిక్స్‌కు బ్రిస్బేన్ ఆతిథ్యమివ్వనున్నాయి. 2036 కోసం పోటీ దేశాలతో సమానంగా భారత ప్రయత్నాలు చేస్తోంది. భారత్ కు బిడ్ దక్కితే దేశ వ్యాప్తంగా ఉన్న ప్రధాన నగరాల్లోని వసతులకు తగిన విధంగా ఈవెంట్ల నిర్వహణకు కసరత్తు కొనసాగుతోంది. ఇందు కోసం కొన్ని క్రీడల నిర్వహణ పైన ప్రతి పాదనలు సిద్దమయ్యాయి.ఒడిశాలో హాకీ, రోయింగ్ ఈవెంట్లను భోపాల్‌లో, నోయింగ్, కయాకింగ్‌లకు పుణె వేదికగా నిర్వహిం చేలా ప్రణాళికలు సిద్దం అవుతున్నాయి. అదే సమయంలో క్రికెట్ కోసం ముంబయి, దిల్లీ, అహ్మా దాబాద్ నగరాలకు ప్రాధాన్యత ఇస్తున్నారు. ఇక, ఇండోర్ ఈవెంట్లకు చాలా వరకు అహ్మదాబాద్ లోని స్పోర్ట్స్ కాంప్లెక్స్ వేదిక కానుంది. పెద్ద మొత్తంలో ఈవెంట్లను ఆర్గనైజ్ చేసేందుకు అవసర మయ్యే అన్ని వసతులు అక్కడ ఉన్నాయి. ఖర్చును తగ్గించడం కోసం ఏ ఆతిథ్య దేశమైనా సరే ఒలింపిక్ క్రీడలను ఒకటి కంటే ఎక్కువ నగరాల్లో నిర్వహించడానికి వీలు కల్పించే ప్రతిపాదనకు అంతర్జాతీయ ఒలింపిక్ సంఘం (ఐఓసీ) 2014లోనే ఆమోదం తెలిపింది.దీంతో, భారత్ కు అవకాశం దక్కితే తెలుగు రాష్ట్రాలకు ఒలింపిక్ ఆటలకు ఆతిథ్య జాబితాలో ఉన్నాయి. హైదరాబాద్ కేంద్రంగా క్రీడల నిర్వహణకు అన్ని రకాలుగా సదుపాయాలు అందు బాటులో ఉన్నాయి. అదే విధంగా ఏపీలో అమరావతి, విశాఖ కేంద్రాలను విశ్వ క్రీడలకు అనుకూలంగా తీర్చి దిద్దుతామని చెబుతున్నారు. అయితే, హైదరాబాద్ లో మాత్రం ఒలింపిక్ క్రీడలు నిర్వహించే అవకాశం వదులుకోకూడదని ప్రభుత్వం భావిస్తోంది. కేంద్రం ప్రస్తుతం చేస్తున్న సంప్రదింపుల గురించి ఆరా తీస్తోంది. కేంద్రంతోనూ హైదరాబాద్ లో నిర్వహణ పైన ప్రతిపాదన లు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్దమైనట్లు సమాచారం.

# మూవీ రివ్యూ : గేమ్ ఛేంజర్




**నటీనటులు: రామ్ చరణ్-కియారా అద్వానీ-అంజలి-ఎస్.జె.సూర్య-జయరాం-శ్రీకాంత్-సునీల్-సముద్రఖని-నవీన్ చంద్ర-వెన్నెల కిషోర్ తదితరులు**
**సంగీతం: తమన్**
**ఛాయాగ్రహణం: తిరు**
**కథ: కార్తీక్ సుబ్బరాజ్**
**మాటలు: సాయిమాధవ్ బుర్రా**
**నిర్మాత: దిల్ రాజు**
**స్క్రీన్ ప్లే-దర్శకత్వం: శంకర్**

**తమిళ లెజెండరీ డైరెక్టర్ శంకర్ టాలీవుడ్ అరంగేట్రం కోసం ఆయన అభిమానులు ఎప్పట్నుంచో ఎదురు చూస్తున్నారు. ఎట్టకేలకు ఆయన తెలుగులో ఓ సినిమా చేశారు. అదే గేమ్ చేంజర్. 'ఆర్ఆర్ఆర్' లాంటి మెగా సక్సెస్ తర్వాత రామ్ చరణ్ సోలో హీరోగా నటించిన చిత్రమిది. దీనిపై భారీ అంచనాలే ఉన్నాయి. ఈ రోజే ప్రేక్షకుల ముందుకు వచ్చిన 'గేమ్ చేంజర్'.. ఆ అంచనాలను ఏమేర అందుకుందో చూద్దాం పదండి.**

**కథ:** రామ్ నందన్ (రామ్ చరణ్) కొత్తగా విశాఖపట్నానికి కలెక్టరుగా నియమితుడైన అధికారి. దాని కంటే ముందు అతను ఐపీఎస్ అధికారిగా పని చేస్తాడు. కాలేజీ రోజుల్లో అతను.. దీపిక (కియారా అద్వానీ)ను ప్రేమిస్తాడు. ఆమె కూడా అతణ్ని ఇష్టపడుతుంది కానీ.. ఓ కారణం వల్ల అతడికి దూరంగా వెళ్లిపోతుంది. కానీ కలెక్టర్ అయ్యాక రామ్.. మళ్లీ దీపికకు దగ్గరవుతాడు. మరోవైపు రామ్ కలెక్టర్ కాగానే విశాఖలో జరుగుతున్న అక్రమాలన్నింటినీ ఆపడంతో ఆ మాఫియాను నడిపే మంత్రి మోపిదేవి (ఎస్.జె.సూర్య) కోపం వస్తుంది. దీంతో ఇద్దరి మధ్య ఘర్షణ మొదలవుతుంది. ఈ క్రమంలోనే అనుకోకుండా మోపిదేవిపై రామ్ చేయి చేసుకోవడంతో అతను సస్పెండ్ అవుతాడు. అదే సమయంలో ముఖ్యమంత్రి బొబ్బిలి సత్యమూర్తి (శ్రీకాంత్) హఠాత్తుగా చనిపోవడంతో మోపిదేవికి సీఎం అయ్యే అవకాశం వస్తుంది. కానీ చనిపోయే ముందు సత్యమూర్తి తీసుకున్న సంచలన నిర్ణయంతో రామ్ అనూహ్యంగా ముఖ్యమంత్రి అవుతాడు. ఇంతకీ సత్యమూర్తి ఆ నిర్ణయం ఎందుకు తీసుకున్నాడు.. రామ్ తో అతడికి ఉన్న సంబంధమేంటి.. కొత్త బాధ్యతలు అందుకున్నాక రామ్ ఏం చేశాడు.. ఈ ప్రశ్నలన్నింటికీ తెర మీదే సమాధానం తెలుసుకోవాలి.

**కథనం-విశ్లేషణ:**'గేమ్ చేంజర్' నుంచి వచ్చిన తొలి టీజర్లో హీరో రామ్ చరణ్ ను భిన్న అవతారాల్లో చూపించిన శంకర్.. చివర్లో 'ఐయామ్ అన్ ప్రెడిక్టబుల్' అని చెప్పించి ప్రేక్షకుల్లో క్యూరియాసిటీ పెంచాడు. చరణ్ అన్ని గెటప్స్ వేయడం.. 'అన్ ప్రెడిక్టబుల్' డైలాగ్ చెప్పడం చూసి.. శంకర్ ప్రేక్షకులు అంచనా వేయలేని విధంగా ఏదో చేయబోతున్నాడనే భావన కలిగింది. కానీ 'గేమ్ చేంజర్' థియేటర్లో కూర్చున్నాక ఆ అన్ ప్రెడిక్టబుల్ థింగ్స్ ఏంటో చూద్దామని ఎదురు చూస్తూనే ఉంటాం. సమయం గడిచిపోతూనే ఉంటుంది. పాత్రలు మామూలుగానే అనిపిస్తుంటాయి. కథ రొటీన్ గానే సాగిపోతుంటాయి. సన్నివేశాల్లో కూడా అంత విశేషం ఏమీ కనిపించదు. శంకర్ కొత్తగా ఇంకేం చూపిస్తాడా అని ఎదురు చూస్తుండగానే.. 'ఎ శంకర్ ఫిలిం' అని ఎండ్ కార్డు పడిపోతుంది. డిఫరెంట్ సినిమాలకు కేరాఫ్ అడ్రస్ గా మారిన కార్తీక్ సుబ్బరాజ్ అందించిన కథ ఇది అంటే నమ్మబుద్ధి కాదు. పోనీ దానికి శంకర్ మార్కు ట్రీట్మెంట్ అయినా తోడైందా అంటే అదీ లేదు. అప్పన్న పాత్రలో చరణ్ పెర్ఫామెన్స్.. కొన్ని ఎపిసోడ్ల వరకు మాత్రం ఓకే అనిపించే 'గేమ్ చేంజర్' ఒక సగటు కమర్షియల్ ఎంటర్టైనర్ అనిపిస్తుందే తప్ప.. ఇందులో ఎక్కడా ప్రేక్షకులను ఆశ్చర్యపరిచే అంశాలు లేవు. 'గేమ్ చేంజర్' ప్రి రిలీజ్ ఈవెంట్లో శంకర్ మాట్లాడుతూ.. ఇది రీల్స్ కాలం అని.. అందుకు తగ్గట్లే ఏ విషయాన్నయినా తక్కువ టైంలో ఎఫెక్టివ్ గా చెప్పాలని.. 'గేమ్ చేంజర్'లో అదే ప్రయత్నం చేశానని చెప్పుకున్నాడు. ఐతే శంకర్ ట్రెండుకు తగ్గట్లు మారే ప్రయత్నం చేసే క్రమంలో తన బలాన్ని కోల్పోయాడనిపిస్తుంది 'గేమ్ చేంజర్' చూస్తుంటే. సినిమా అంతటా ఏదో హడావుడిగా అనిపిస్తుందే తప్ప.. శంకర్ ఒకప్పట్లా విషయాన్ని బలంగా చెబుతున్న ఫీలింగ్ కలగదు. శంకర్ సినిమా అంటే.. ప్రేక్షకులను ఆశ్చర్యపరిచేలా ఏదో 'స్పెషల్'గా ఉంటుందని చూస్తాం. కానీ హీరో ఇంట్రడక్షన్ నుంచి ఆయన ఒక మూస ధోరణిలో వెళ్లిపోవడమే ఇందులో పెద్ద 'సర్ప్రైజ్'. సామాజికాంశాలను ఎంటర్టైనింగ్ గా చెప్పడంలో తనకే సొంతమైన నైపుణ్యాన్ని ఆయన కోల్పోయారనిపించేలా ఇందులో కథ.. సన్నివేశాలు సాగుతాయి. సమకాలీన పరిస్థితులను.. రాజకీయాలను గుర్తు చేసేలా సన్నివేశాలను తీర్చిదిద్దుకున్నారు కానీ.. వాటిని ప్రెజెంట్ చేయడంలో శంకర్ ఒకప్పుడు చూపించిన షార్ప్ నెస్ ఇప్పుడు కనిపించలేదు. ఆయన సినిమాల్లో ఎప్పుడూ ఉండే బలమైన ఎమోషన్ ఇందులో మిస్సయింది.

'గేమ్ చేంజర్'లో మోస్ట్ ఎఫెక్టివ్ గా అనిపించేది అప్పన్న పాత్ర నేపథ్యంలో సాగే ఫ్లాష్ బ్యాక్ ఎపిసోడ్. డబ్బులు లేని రాజకీయం చేయాలని తపించే ఒక నాయకుడి కథను తక్కువ టైంలో ఎఫెక్టివ్ గా చూపించగలిగాడు శంకర్. చరణ్ కూడా మంచి పెర్ఫామెన్స్ ఇవ్వడం వల్ల ఆ పాత్ర.. ఎపిసోడ్ బాగానే ఎలివేట్ అయ్యాయి. ఈ పాత్ర ఇంకా కొంతసేపు.. అసలు సినిమా అంతే ఇదే ఉంటే ఎంత బాగుంటుందో అనిపిస్తుంది. అందులో ఎమోషన్ బాగా వర్కవుట్ అయింది. కానీ ఆ ఎపిసోడ్ కు కూడా ఒక రొటీన్ ముగింపునిచ్చి.. అప్పటిదాకా చూస్తున్న 'సాధారణ' సినిమాలోకి తిరిగి తీసుకెళ్తాడు శంకర్. దీనికి ముందు తర్వాత మాత్రం 'గేమ్ చేంజర్' చాలా మామూలుగా అనిపిస్తుంది. శంకర్ సినిమాల్లో వీకెస్ట్ లవ్ స్టోరీల్లో ఒకటిగా ఇందులో చరణ్-కియారా మధ్య వచ్చేది చెప్పొచ్చు. హీరోకు యాంగర్ ఇష్యూస్ ఉండడం.. అది కథానాయికకు సమస్యగా మారడం.. దశాబ్దాల నుంచి చూస్తున్నాం. దీంతో సహా చాలా ఎపిసోడ్లు చూస్తే.. శంకర్ వేరే సినిమాల్లోని సన్నివేశాలను అనుకరిస్తున్నట్లు అనిపిస్తుందే తప్ప.. ఒరిజినాలిటీ చూపించట్లేదనిపిస్తుంది.

హీరో ఎంట్రీతోనే ఒక రొటీన్ మాస్ సినిమా చూస్తున్న ఫీలింగ్ కలిగించే 'గేమ్ చేంజర్'.. ప్రి ఇంటర్వెల్ వరకు మామూలుగా నడిచిపోతుంది. మధ్యలో లవ్ స్టోరీ చాలా బోరింగ్ గా అనిపిస్తుంది. కథలో కీలక మలుపు వచ్చే సన్నివేశాలతో సినిమా కొంచెం పుంజుకుంటుంది. అక్కడి నుంచి ఫ్లాష్ బ్యాక్ అయ్యే వరకు ఓ 40 నిమిషాలు టెంపో మెయింటైన్ చేయగలిగినా.. ఆ తర్వాత మళ్లీ మామూలే. హీరో-విలన్ ఫేసాఫ్ విషయంలో చాలా ఊహించుకుంటాం కానీ.. అదంత ఎఫెక్టివ్ గా లేదు. సినిమా ముగింపు దశకు వచ్చేకొద్దీ సాగతీతగా అనిపిస్తుందే తప్ప.. తర్వాత ఏం జరుగుతుందనే ఆసక్తి రేకెత్తించలేకపోయింది. ఎండ్ టైటిల్స్ పడ్డాక.. కొత్తతరం రాజకీయం గురించి హీరో పాత్ర ప్రసంగం ఇస్తుంటే.. ఇలాంటి విషయాలను సన్నివేశాల రూపంలో ఎఫెక్టివ్ గా చెప్పడం కదా శంకర్ స్టైల్.. ఇలా లెక్చర్ ఇప్పిస్తున్నాడేంటి అనే సందేహం కలుగుతుంది. అలాంటపుడు 'శంకర్ ఈజ్ బ్యాక్' అని ఎలా అనగలం?

నటీనటులు: రామ్ చరణ్ డిఫరెంట్ షేడ్స్ ఉన్న పాత్రల్లో బాగానే చేశాడు. ఐతే కాసేపే కనిపించినా.. అప్పన్న పాత్ర ప్రత్యేకంగా అనిపిస్తుంది. వైకల్యంతో కూడిన పాత్ర కావడంతో అందులో 'రంగస్థలం' ఛాయలు కనిపిస్తాయి. తక్కువ నిడివితోనే ప్రేక్షకులను ఆ క్యారెక్టర్ ఆకట్టుకుంటుంది. చరణ్ మనసు పెట్టి చేసిన పాత్రలా అనిపించడంతో తన నటన కూడా ఎలివేట్ అయింది. ఇక కాలేజీ కుర్రాడిగా.. సివిల్ సర్వెంటుగా కూడా చరణ్ ఓకే అనిపించాడు. ఆ పాత్రలు.. అందులో తన నటన కొత్తగా అయితే అనిపించదు. హీరోయిన్ కియారా అద్వానీ చూడ్డానికి బాగుంది. పాటల్లో తన అందం హైలైట్ అయింది. కానీ తన పాత్ర మాత్రం అనాసక్తికరంగా సాగుతుంది. అంజలి మంచి పెర్ఫామర్ అని మరోసారి రుజువు చేసింది. తక్కువ సన్నివేశాల్లోనే తనదైన ముద్ర వేసింది. విలన్ పాత్రలో ఎస్.జె.సూర్య తన శక్తిమేర పెర్ఫామ్ చేశాడు కానీ.. తన పాత్ర ఆశించినంత గొప్పగా లేదు. సూర్య విలన్ అంటే తన పాత్ర ఇంకా టిపికల్ గా ఉండాలని కోరుకుంటాం. నెగెటివ్ షేడ్స్ ఉన్న సత్యమూర్తి పాత్రలో శ్రీకాంత్ బాగా చేశాడు. సహాయ పాత్రలో సముద్రఖని రాణించాడు. సునీల్ పాత్ర నుంచి కామెడీ పిండాలని చూసి ఫెయిలయ్యారు. వెన్నెల కిషోర్ పాత్ర కూడా వృథానే. హుందాతనంతో కూడిన పాత్రలు చేసే జయరాంతో కామెడీ చేయించాలని చూస్తే అది కూడా బూమరాంగ్ అయింది. నవీన్ చంద్ర కూడా తనకు సరిపోని పాత్ర చేశాడు.

**సాంకేతిక వర్గం:** 'గేమ్ చేంజర్'లో టెక్నికల్ టీం మంచి ఔట్ పుట్ కోసమే ప్రయత్నించింది. కానీ శంకర్ ఒకప్పుడు నెలకొల్పిన ప్రమాణాలను ఈ టీం అందుకోలేకపోయింది. తమన్ పాటల్లో 'జరగండి'.. ఫ్లాష్ బ్యాక్ సాంగ్ బాగున్నాయి. నేపథ్య సంగీతం ఓకే. 'జరగండి' పాట చిత్రీకరణ టీం చెప్పినంత గొప్పగా లేదు. వెరైటీ సెట్టింగ్.. భారీ ఖర్చును ఎలివేట్ చేసేలా కొరియోగ్రఫీ-సినిమాటోగ్రఫీ లేకపోయాయి. ధోప్ సాంగ్ బాగుంది. నానా హైరానా పాటను సినిమా నుంచి లేపేయడం షాకే. తిరు కెమెరా వర్క్ బాగుంది. కానీ ప్రేక్షకులను ఆశ్చర్యపరిచే స్థాయిలో అయితే లేదు. నిర్మాణ విలువలు బాగున్నాయి. సినిమా రిచ్ గానే కనిపిస్తుంది. కార్తీక్ సుబ్బరాజ్ కథలో తన నుంచి ప్రేక్షకులు కోరుకునే కొత్తదనం లేదు. ఫ్లాష్ బ్యాక్ ఎపిసోడ్లో కథను మలుపు తిప్పే అంశం బాగుంది. సాయిమ్మధవ్ బుర్రా మాటల్లో ఆయన కలం పదును కనిపించలేదు. డైలాగ్స్ మామూలుగా సాగిపోయాయి. ఇక దర్శకుడు శంకర్ విషయానికి వస్తే.. 'ఇండియన్-2'తో పోలిస్తే ఆయనకిది కమ్ బ్యాక్ అనొచ్చు. కానీ దాన్ని పక్కన పెట్టి చూస్తే మాత్రం ఆయన అంచనాలను అందుకోలేకపోయాడు. సామాజిక అంశాలను జోడించి టాప్ క్లాస్ ఎంటర్టైన్మెంట్ అందించే పాత శంకర్ ఇందులో కనిపించలేదు. రైటింగ్.. టేకింగ్ రెండింట్లోనూ శంకర్ మార్కు మిస్సయింది.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY CHALLA SRIKANTH, PRINTED AT SRINIVASA PRINTERS D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA WEST,(U) VILLAGE, BAPATLA -522101, GUNTUR DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA -522101 GUNTUR DISTRICT, ANDHRA PRADESH,
EDITOR : CHALLA SRIKANTH, RNI : APBIL / 2023 / 86665, CELL: 6281086394 , EMIL SRIKANTH9550389070@GMAIL.COM